


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :100 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 15 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :100 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 15 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

- పార్టీ సభ్యత్వ సంఖ్య 73 లక్షలకు చేరుకుందన్న ముఖ్యమంత్రి
- టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి ఉన్నాయని వెల్లడి
- ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను అభినందించిన చంద్రబాబు
- పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదన్న టీడీపీ అధినేత
- కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారన్న బాబు




**పెన్ పవర్ డెస్క్:**సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిం దని పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఆయన అభినందించారు. టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు. పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి. ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు. కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు అయ్యామని నిర్లక్ష్యం చేస్తున్నారు. పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు" అని చంద్రబాబు అన్నారు.

## పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక... హాజరైన సీఎం చంద్రబాబు



- ఎన్టీఆర్ నటించిన తొలి చిత్రం మనదేశం విడుదలై 75 ఏళ్లు
- అత్యంత ఘనంగా సినీ వజ్రోత్సవ కార్యక్రమం
- తారకరామం-అన్న గారి అంతరంగం పుస్తకావిష్కరణ

**పెన్ పవర్ డెస్క్:**విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు సినీ వజ్రోత్సవ వేడుకను కృష్ణా జిల్లా పోరంకిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్టులుగా ఏపీ సీఎం చంద్రబాబు, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. బీజేపీ ఎంపీ పురందేశ్వరి, సీనియర్ నటి జయప్రద, నటుడు కృష్ణంరాజు అర్ధాంగి శ్యామల, సీనియర్ నిర్మాతలు కేఎస్ రామారావు, డి.సురేశ్ బాబు తదితర సినీ రంగ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్టీఆర్ తొలి చిత్రం 'మనదేశం' విడుదలై 75 ఏళ్లయిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్

వివరాలు 2లో..

## నేను ఎక్కడికీ పారిపోలేదు.. ఇంట్లోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నా



**పెన్ పవర్ డెస్క్:**మంచు ఫ్యామిలీలో గొడవలు అటు సినీ ఇండస్ట్రీలో, ఇటు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ లు పరస్పర ఫిర్యాదులు చేయడంతో మొదలైన రచ్చ చాలా మలుపులు తిరిగింది. ఆస్తి పంపకాల విషయంలో చర్చలకు మంచు మనోజ్, మోహన్ బాబు, మంచు విష్ణు ఓకే చెప్పటంతో వివాదం కాస్త సద్దుమణిగింది. అయితే..మోహన్ బాబు తన లైసెన్సుడ్ గన్ ని పోలీసులకు

వివరాలు 2లో..

## సౌత్ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన వేటు.. పదవినుంచి తొలగింపు



**పెన్ పవర్ డెస్క్:**సౌత్ కొరియా అధ్యక్షుడిగా అభిశంసన వేటు పడింది. మొదటి సారి సొంత పార్టీ సభ్యుల గైర్హాజరుతో పదవీ గండం తప్పించుకున్నా ..ఈ సారి తప్పించుకోలేక పోయారు..మొత్తం 204 మంది సభ్యుల మద్దతుతో అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ను పదవినుంచి తొలగిస్తూ సౌత్ కొరియా జాతీయ అసెంబ్లీ శనివారం (డిసెంబర్ 14) అభిశంసన ఓటు వేసింది. యున్ అభిశంసనకు జాతీయ అసెంబ్లీలో మూడింట రెండొంతుల మంది లేదా 300 మంది సభ్యుల్లో 200 మంది

వివరాలు 2లో..

## రైతుల 'ఢిల్లీ ఛలో 'లో ఉద్రిక్తత..

### మరోసారి ర్యాలీ నిలిపివేత

- శంభు సరిహద్దులో మరోసారి ఉద్రిక్త వాతావరణం
- రైతుల 'ఢిల్లీ ఛలో'ను అడ్డుకున్న భద్రతా సిబ్బంది
- రైతులను చెదరగొట్టేందుకు బాష్పవాయు ప్రయోగం

వివరాలు 2లో..



## తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు...

### టోకెన్లు ఉన్నవారికే దర్శనం

- తిరుమల కొండపై జనవరి 10 నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు
- కీలక నిర్ణయాలు తీసుకున్న టీటీడీ బోర్డు
- వీఐపీ దర్శనాలు పది రోజుల పాటు రద్దు
- సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్న బీఆర్ నాయుడు



వివరాలు 2లో..

## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది

### అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ

- డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయని ఆందోళన
- మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమని వ్యాఖ్య
- నేరాల కారణంగా రేప్ క్యాపిటల్, క్రైమ్ క్యాపిటల్ అంటున్నారన్న కేజ్రీవాల్

**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీ నేరాలకు కూడా రాజధానిగా మారిందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయన్నారు. మహిళలపై నేరాలు, హత్యల్లో



వివరాలు 2లో..

# 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

- కులగణనతో కొత్త బాటలు వేస్తాం
- రాజ్యంగ పరిరక్షణే మా సిద్ధాంతం
- అగ్నివీర్‌తో యువత బొటనవేలు తెంచారు
- భారతంలో ద్రోణుడిలాగే వ్యవహరిస్తుండ్రు
- రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తారా..?
- మతానికి వ్యతిరేకంగా మరో మతాన్ని ఉసిగొల్పాలని రాజ్యాంగంలో ఎక్కడుందో నాకు చూపించండి
- సావర్కర్ గురించి ప్రశ్నిస్తే నన్ను దోషి అంటుండ్రు
- లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సమాన రాజకీయ ప్రాతినిధ్యం లభించాల న్నదే తమ అభిమతమని, అందుకే కులగణనలో కొత్త బాటలు వేస్తామని 50 శాతం రిజర్వేషన్ అనే గోడను బద్దలు కొడతామని రాహుల్ గాంధీ అన్నారు. జనాభా ప్రాతిపదికన అందరికీ అన్ని సామాజిక వర్గాలకు అవకా శాలు కల్పిస్తామని అన్నారు. ఇవాళ రాజ్యాంగంపై చర్చ సందర్భంగా లోక్ సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. దేశం కోసం రాజ్యాంగ మని అన్నారు. ఎందరో మహానుభావుల ఆలోచనలో రూపుదిద్దుకున్నదే రాజ్యాంగమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా ఇండియా కూటమి పనిచేస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని తెరిస్తే.. అంబేద్కర్, గాంధీ, నెహ్రూల ఆకాంక్షలు, ఆలోచనలు

వివరాలు 2లో..



## ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

### ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం



- వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదనడంపై ఆగ్రహం
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన
- మైనార్టీలు అధికారం కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదంటూ విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం

వివరాలు 2లో..

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు



- వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు
- విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల
- వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించామని వెల్లడి
- చంద్రబాబు, పవన్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుంటారన్న మంత్రి

వివరాలు 2లో..

## ఫొటోలకు పోజులు కాదు..పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి

- బీఆర్ఎస్ గురుకుల బాటతో సర్కారులో చలనం
- మాజీ మంత్రి కేటీఆర్‌ట్వీట్

**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ గురుకు ల బాటతో కాంగ్రెస్ సర్కారులో ఎట్టకేలకు చలనం వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చి సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు,

వివరాలు 2లో..



## రానున్న రోజుల్లో ఆ పంటతో అధిక లాభం



**పెన్ పవర్ డెస్క్:**వరిసాగులో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రానున్న రోజుల్లో ఆయిల్‌పామ్‌సాగుతో అధిక లాభాలు వస్తాయన్నారు. కలెక్టర్, ఎస్పీ జీతాల కంటే ఎక్కువగా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మళ్లీ ఎన్నికలు తప్పవా

దేశంలో రాజకీయ వ్యవస్థ అన్నింటికి ఆటంకంగా మారుతోంది. ఒకప్పుడు చాలా దేశాలకన్నా ముందు ఉన్న మన దేశం.. ఇప్పుడు మాత్రం వెనుకబడింది. దీనికి కారణం రాజకీయాలు.. తరచూ ఎన్నికలు జరగడమే. ఒప్పుడు వెనుకబడిన చైనా.. ఒకే పార్టీ అధికారంలో ఉండడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. దీంతో మన దేశ అభివృద్ధికి ఆటంకం రాజకీయాలే అని చాలా మంది భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ కూడా దీనినే నమ్ముతున్నారు. ఈ క్రమంలోనే వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను తెరపైకి తెచ్చారు"వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కనీసం ఆరు బిల్లులు పాస్ చేయాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే దానికి ప్రభుత్వానికి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉంటుంది. పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్‌డీఏకు సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఏ సభలోనూ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం చాలా కష్టతరమైన పనే చెప్పాలి. జమిలి ఎన్నికలకు సంబంధించి గతంలో కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కేంద్రం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీని కోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సమాయత్తం అవుతోంది. మొత్తం 2 దశల్లో ఎన్నికలు జరగనుండగా.. తొలి దశలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు.. అవి పూర్తైన 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా ఉపయోగించనున్నారు. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లుకు సిఫార్సు చేయాలని సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకూ అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కి పైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే, ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది. ఇక ఎన్నికల వ్యవయం పెరుగుతుండడంతో నేతలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఎన్నికల కోసమే డబ్బులు పోగుచేసుకుంటున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఎన్నికయ్యే నేతల్లో చాలా మంది ఇప్పుడు సంపాదనే లక్ష్యంగా పోటీ పాలన సాగిస్తున్నారు. దీంతో రాజకీయాలు కాస్ట్లీ అయిపోయాయి. దీంతో నేతలు అవినీతి సొమ్మునే ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే ఐదు రాష్ట్రా?టల్లో ఎన్నికలు జరిగాయి. మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిహార్, ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ పరిస్థితి మార్చాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే వన్ నేషన్, వన్ ఎలక్షన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ వేసి నివేదిక కోరింది. కమిషన్ అన్ని పార్టీలతో చర్చించి నివేదిక అందించింది. తాజాగా వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఇక పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడమే తరువాయి. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం సవరించాల్సి ఉంటుంది. సుమారు 18 సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమిలీ ఎన్నికలే జరిగేవి. కానీ ప్రభుత్వాలు కూలిపోవడం, రాజకీయ అనిశ్చితితో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం, ప్రభుత్వాలు రద్దు చేయడం వంటివి జరుగుతున్నాయి. దీంతో ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో తెలియడం లేదు. ఫలితంగా దీనిని సరిచేయాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ముందు కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాల పరిమితిని తగ్గించాలి. రాజ్యసభలోని 245 సీట్లలో ఎన్డీఏకు 112, ప్రతిపక్ష పార్టీలకు 85 ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీకి ప్రభుత్వానికి కనీసం 164 ఓట్లు అవసరం. లోక్‌సభలో కూడా 545 సీట్లకు గాను ఎన్‌డీఏకు 292 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 364 వద్ద ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం వల్ల సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని ప్రభుత్వం కొంతకాలంగా ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని ఎన్డీఏ సర్కార్ కంకణం కట్టుకుంది. అంటే.. జమిలి ఎన్నికల పట్ల వైసీపీ సానుకూలంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో.. జగన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే పనిలో పడ్డారు. అటు కేడర్ కూడా గతంలో పోలిస్తే.. కాస్త యాక్టివ్ అయ్యింది. జమిలి ఎన్నికలు జరిగితే తప్పకుండా మేలు జరుగుతుందని వైసీపీ భావిస్తోంది. ఇక టీడీపీ విషయానికొస్తే.. జమిలిపై ఇప్పటివరకు ఆ పార్టీ స్పందించలేదు. అదే సమయంలో.. జమిలి వస్తే ఎంతోకొంత నష్టం జరగొచ్చని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్టు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో ఉన్న ఊపు, వైసీపీపై కోపం.. జమిలి ఎన్నికలు జరిగే నాటికి ఉంటుందా అనే చర్చ టీడీపీ వర్గాల్లో జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ అనుకున్నట్టు జరిగితే.. 2027 మార్చి తర్వాత ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. అప్పటికీ పరిస్థితి ఇలానే ఉంటుందా అని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జమిలి ఎన్నికలకు దేశంలోని 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఎదుట 47 పార్టీలు వాదనలు వినిపించాయి. ఇండియా కూటమిలోని పలు పార్టీలు జమిలిని వ్యతిరేకిస్తున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది. అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి కేంద్రం పక్కనబెట్టింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణ, 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుందని అంటున్నారు. కొన్నిసార్లు అనేక దశల్లో జరిగే రాష్ట్ర ఎన్నికలను నిర్వహించడంలో పోల్ కమిషన్ ఎదుర్కొంటున్న లాజిస్టికల్ సవాలును ఎత్తి చూపుతూ ప్రతిపక్షం ఈ ఆలోచనను సరికాదని విమర్శిస్తుంది. ఆలోచన బాగుంది కానీ ఆచరణ కూడా బాగుండాలి. అనిశ్చితి ఉంటే ఏం చేయాలి, ప్రభుత్వాలు మధ్యలో కూలితే ఏమవుతంది అన్నది కూడా స్పష్టత ఇవ్వాలి. సంకీర్ణాలు వస్తే పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలియాలి. ఇందుకు జనంలో అవగాహన రావాలి. వీటిపైనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ విధానం సక్సెస్ అవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంటుంది.

# రైతుల 'ఢిల్లీ ఛలో 'లో ఉద్రిక్తత.. మరోసారి ర్యాలీ నిలిపివేత

**పెన్ పవర్ డెస్క్:**కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్ల సాధనే లక్ష్యంగా రైతులు శనివారం పునఃప్రారంభించిన 'ఛలో ఢిల్లీ' ర్యాలీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతుల పాదయాత్రను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. హర్యానా-పంజాబ్ సరిహద్దులో రైతులను చెదరగొట్టేందుకు హర్యానా పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ ఫిరంగులను ప్రయోగించారు. ఈ పాదయాత్రలో 101 మంది రైతులు పాల్గొనగా దాదాపు 10 మంది రైతులు గాయపడ్డారు. దీంతో మరోసారి 'ఛలో ఢిల్లీ' యాత్రను నిలిపివేస్తూ రైతులు నిర్ణయించుకున్నారు. కాగా, కాంగ్రెస్ నేత, మాజీ రెజ్లర్ బజరంగ్ పునియా శంభు సరిహద్దులో రైతులను కలిసి మాట్లాడారు. రైతులను అడ్డుకోవడం లేదని చెబుతూనే బాష్పవాయువు ప్రయోగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. శంభు సరిహద్దును పాకిస్థాన్ సరిహద్దులా వ్యవహరిస్తున్నారని, రైతు నేతలు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకోవాలా

అని ప్రశ్నించారు. డిసెంబరు 6న రైతులు 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ మొదలుపెట్టారు. అయితే శంభు సరిహద్దులో పోలీసులు అడ్డుకుంటున్నారు. డిసెంబరు 6, 8 తేదీలలో కూడా రైతులను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. దీంతో ఇవాళ మరోసారి ప్రయత్నించారు.

# తిరుమలలో 10 రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు...

**పెన్ పవర్ డెస్క్:**టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బీఆర్ నాయుడు తిరుమల వ్యవహారాల్లో తనదైన ముద్రవేస్తున్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని ఆయన తొలి రోజు నుంచి చెబుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. జనవరి 10 నుంచి 19 వరకు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్నట్టు బీఆర్ నాయుడు నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే, ఈ సమయంలో అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే స్వామివారి దర్శనాలకు అనుమతి ఇస్తున్నట్టు స్పష్టం చేశారు. ఎంతో విశిష్టత కలిగిన వైకుంఠ ఏకాదశి పర్వదినం నేపథ్యంలో తిరుమల ఆలయంలో ప్రతి ఏడాది వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తుండడం తెలిసిందే. ఈ మేరకు టీటీడీ ఇప్పటి నుంచే విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధికారులు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి (జనవరి 10) రోజున దర్శనాలకు అనుమతించబోమని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. జనవరి 10 నుంచి 19 వరకు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, పసిబిడ్డలు, దివ్యాంగులు, వృద్ధులు, రక్షణ శాఖ, ఎన్నారై

తదితర విశేష దర్శనాలను ఈ పది రోజుల పాటు రద్దు చేస్తున్నామని బీఆర్ నాయుడు వివరించారు.

ఇక... దర్శన టోకెన్లు, స్పెషల్ దర్శన్ టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని... టోకెన్లు లేని భక్తులను తిరుమల కొండపైకి అనుమతిస్తాం కానీ, స్వామి వారి దర్శనానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. భక్తులకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారం, నిర్ణీత సమయానికి క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచించారు.

గతంలో మాదిరిగా భారీ క్యూలైన్లు ఇక ఉండవని, ఈసారి సాధ్యమైనంత మేర గరిష్ఠ సంఖ్యలో భక్తులకు స్వామివారి దర్శనం కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని... దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకే శ్రీవారి దర్శనం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

- మొదటి పేజీ తరువాయి

మనకు కనిపిస్తాయన్నారు. ఎన్డీఏ పాలనలో ఆర్థిక, సామాజిక సమానత్వాలు లేకుండా పోయాయని అన్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన కులాలు, రైతులు, శ్రామికుల బొటన వేళ్లు ఎవరు కత్తిరిస్తున్నారో చూపించాలనుకున్నామని చెప్తూ మహాభారతంలోని ద్రోణాచార్యుడి పాత్రను గుర్తు చేశారు. అప్పటి కుల వివక్షను ప్రస్తావించారు. 'ఏకలవ్యుడు ద్రోణాచార్యుడి దగ్గరకు విలువిద్య నేర్పమని వెళ్లాడు. నువ్వు మా జాతివాడివి కాదని ఏకలవ్యుడ్ని వెనక్కి పంపాడు. ద్రోణుడి ప్రతిరూపంతో ఏకలవ్యుడు విలువిద్య నేర్చుకున్నాడు. ద్రోణుడు కోరితే తన బొటనవేలును గురుదక్షిణగా ఇచ్చాడు.'అని అన్నారు. ద్రోణుడి మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం కూడా యువత బొటన వేలిని కత్తిరిస్తోందని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకున్నాయని అన్నారు.

కనీస మద్దతు ధర కోసం నిరసన తెలిపేందుకు ఢిల్లీ వస్తున్న రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించారని, అదానీ, అంబానీలను అందలం ఎక్కిస్తున్న మీరు రైతుల బొటన వేలు తెంపేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభయ ముద్రతో కాంగ్రెస్ పార్టీ భరోసా ఇస్తే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం బొటన వేళ్లను తెంచేస్తోందని అన్నారు. ఇదే ఎన్డీఏ, ఇండియా కూటమికి మధ్య ఉన్న తేడా అని పేర్కొన్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా.. ఒక మతంతో మరొక మతానికి వ్యతిరేకంగా ద్వేషాన్ని వెదజల్లుతారని, అలా వ్యవహరించాలని రాజ్యాంగంలో ఎక్కడుందో చూపాలని డిమాండ్ చేశారు. సావర్కర్ గురించి ప్రశ్నిస్తే తనను దోషిగా చూస్తున్నారని అన్నారు. అనేకమంది మేధావుల లోచనలకు ప్రతిరూపం మన రాజ్యాంగమని దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని చెప్పారు.

# 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

**పెన్ పవర్ డెస్క్:**'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు.

రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్

టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు.

ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

# ఫొటోలకు పోజులు కాదు..పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి

- మొదటి పేజీ తరువాయి

తల్లిదండ్రులలో ఆవేదన కలిగించారని ఫైర్‌అయ్యారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. 'బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్ట్ వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రి బెడ్లను ఎక్కించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రిలో బెడ్ల కోసం పోటీ. దొంగలుపడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు. -పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు-గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయ కండి- గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

# ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీదే మొదటి స్థానమన్నారు. ఢిల్లీలో బాంబు బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ శాంతిభద్రతలపై తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యను వివరించేందుకు తనకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలోనే అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేరాల కారణంగా ఢిల్లీకి 'రేప్ క్యాపిటల్', 'క్రైమ్ క్యాపిటల్' అనే కొత్త పేర్లు వస్తున్నాయన్నారు.

# పోరంకిలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక...

- మొదటి పేజీ తరువాయి

అండ్ వెబ్ సైట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. 'తారకరామం-అన్న గారి అంతరంగం' అనే పేరుతో ఈ కమిటీ ఓ పుస్తకం కూడా రూపొందించగా... నేటి కార్యక్రమంలో ఆ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. కాగా, ఎన్టీఆర్ తొలి చిత్రానికి నిర్మాతగా వ్యవహరించిన కృష్ణవేణి కూడా ఈ కార్యక్రమానికి హాజరవడం విశేషం.

# రానున్న రోజుల్లో ఆ పంటతో అధిక లాభం

- మొదటి పేజీ తరువాయి

పామాయిల్ రైతులు ఆదాయం వస్తుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజ్‌లో ఆచార్య జయశంకర్ యూనివర్సిటీ డైమండ్ జూబ్లీ వేడుకలకు చీఫ్‌గెస్ట్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత సీఎం ఎన్టీఆర్‌చొరవతోనే అశ్వారావుపేట అగ్నికల్చర్‌కాలేజీ ఏర్పాటు అయిందన్నారు. ఈ కాలేజీ ఏర్పాటు నా కలలకు పంట అని కొనియాడారు. ఎంతోగానో కృషి చేసిన్నట్లుగా ఆయన తెలిపారు. '35 ఏండ్ల కాలేజీ ప్రస్థానంలో 2500 మంది వ్యవసాయ విద్యార్థులు తయారు అయ్యారు.

రైతులకు మేలు చేసేలా వ్యవసాయ విద్య లో పరిశోధనలు జరగాలి. ఇతర అగ్నికల్చర్‌కాలేజీలకు ఆదర్శంగా అశ్వారావు పేట కాలేజ్ ఉండాలి. పంటలకు వాల్యూ యాడెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్స్ నెలకొల్పాలి. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రణాళిక చేయాలి. ఈ కాలేజీ ఆధునిక మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్త' అని తుమ్మల అన్నారు.

# నేను ఎక్కడికీ పారిపోలేదు.. ఇంట్లోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నా

- మొదటి పేజీ తరువాయి

సబ్మిట్ చేయకపోవడం, మోహన్ బాబు బెయిల్ పిటిషన్ ను కోర్టు రిజెక్ట్ చేసిందంటూ వార్తలు రావడంతో ఈ వివాదం మళ్ళీ తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో మోహన్ బాబు పరారీలో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై స్పందించారు మోహన్ బాబు. తాను ఎక్కడికి పారిపోలేదని, ఇంట్లోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నాని స్పష్టం చేశారు. తన బెయిల్ పిటిషన్ ను కోర్టు తిరస్కరించిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని.. బెయిల్ పిటీషన్ ను కోర్టు కొట్టేయలేదని అన్నారు మోహన్ బాబు.. తాను ఇంట్లోనే ఉన్నానని.. చికిత్స పొందుతున్నానని స్పష్టం చేశారు మోహన్ బాబు. వాస్తవాలు తెలుసుకొని ప్రసారం చేయాలని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు మోహన్ బాబు. ఈ మేరకు ఎక్స్ లో ట్వీట్ చేశారు మోహన్ బాబు.

# సౌత్ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన వేటు.. పదవినుంచి తొలగింపు

- మొదటి పేజీ తరువాయి

మద్దతు అవసరం. అభిశంసన తీర్మానాన్ని తీసు కొచ్చిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన 192 సీట్లు ఉండగా..పీపీపీకి చెందిన ముగ్గురు శాసన సభ్యులు ఉన్నారు.. వీరితో పాటు యూన్ సొంత పార్టీ నేతలు కూడా ఓట్లు వేయడంతో ఓట్ల సంఖ్య 204 దాటింది. దీంతో యూన్ అభిశంసన తీర్మానం ఆమోదించబడింది. యూన్ తొలగింపు వార్త వినగానే జాతీయ అసంబ్లీ ముదు నిరసన కారులు సంబరాలు చేసుకున్నారు. పాటలు పాడారు.. డ్యాన్సులు చేశారు.. కొంతమంది ఆనందంతో కన్నీరు పెట్టారు.

దేశంలో మార్షల్ లా విధించేందుకు యత్నించి వివాదంలో చిక్కుకున్న యూన్.. జాతీయ అసెంబ్లీలో మొదటి సారి అభిశంసనను తప్పించుకున్నారు. సొంత పార్టీ నేతలు అభిశంసన ఓటింగ్ కు హాజరు కాకపోవడంతో రద్దు చేశారు. అభిశంసన సయమలో దక్షిణ కొరియా రాజధాని సియోల్ లోని పార్లమెంట్ భవనం వెలుపల వేలాది మంది ఆందోళనకారులు గుమికూడి యూన్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

యూన్ పై అభిశంసన , తొలగింపుపై ప్రతి పక్ష డెమోక్రటిక్ పార్టీ సంబరాలు చేసుకుంది.. ఇది ప్రజల విజయం అని చెప్పుకొచ్చింది. యూన్ ను అధ్యక్ష పదవినుంచి సస్పెండ్ చేయడంతో ప్రధానమంత్రి హాన్ డక్ సూ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక యూన్ భవిష్యత్తుపై దక్షిణ కొరియా సుప్రీం న్యాయస్థానం నిర్ణయం తీసుకోనుంది. 180 రోజులలోపు తన తీర్పును వెలువరించనుంది. యూన్ తొలగింపు కోర్టు సమర్థిస్తే దక్షిణ కొరియా చరిత్రలో అభిశంసనకు గురైన రెండో అధ్యక్షుగా యూన్ ఉంటాడు. కాగా యూన్ పదవీచ్చుతుడైన తర్వాత 60 రోజులోపు అధ్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉంది.




# పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# టీం స్పిరిట్, మానసిక,శారీరక వికాశానికి క్రీడలు







- ఎంతగానో ఉపయోగపడతాయి
- విజయనగరం 5 వ బెటాలియన్ క్రీడా పోటీల ప్రారంభవేడుకల్లో
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- విజేతలుగా నిలిచిన పోలీసు సిబ్బందికి మెడ ల్స్, జ్ఞాపికలు, సర్టిఫికెట్స్ ప్రదానం చేసిన కమాం డెంట్ మలిక గార్గ్, మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ డిసెంబర్ 14.** :విజయనగరం 5 వ బెటాలియన్ చింతలవలస ఎ.పి.ఎస్పీ పరేడ్ గ్రౌండు నందు డిసెంబరు 14న నిర్వహించిన 36 వ వార్షిక పోలీసు స్పోర్ట్స్ మ రియు గేమ్స్ మీట్ – 2024 ప్రారంభ వేడుకల్లో వి జయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ వార్షిక క్రీడా పోటీల్లో 5వ బెటాలియన్ వివిధ కంపెనీలకు చెందిన తొమ్మిది జట్లు స్పో ర్ట్సు అండ్ గేమ్స్ మీట్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,మాట్లాడుతూ మా వోయిస్టులు,తీవ్రవాదులతో పోరాటం చేయడం లో బెటాలియన్ కు ఘనమైన చరిత్ర కలదని, వారి చట్ట వ్యతిరేక చర్యలను నియంత్రించడం లో బెటాలియన్ పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. బెటాలియన్ పోలీసులు సాధించిన కృషి ఫలితంగా నేడు మనందరం సురక్షితంగా జీవిం చగలుగుతున్నామన్నారు. ఈ బెటాలియన్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిలో స్ఫూర్తిని నింపేందుకు గేమ్స్ అండ్ స్పోర్ట్సు మీ ట్ ను నిర్వహించుకుంటున్నామన్నారు.విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న తీవ్ర మైన పని, మానసిక ఒత్తిడి, కాలాతీతంగా పని చేయడం, సమయానికి భోజనం చేయని కార ణంగా ఆరోగ్యంపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించలేక రిటైరయ్యే సమయానికి అనారోగ్యం పాలవుతు న్నామన్నారు.ఈ స్పోర్ట్సు మీట్ పోలీసు సిబ్బం దిలో స్ఫూర్తి నించడంతోపాటు,ఒక మంచి ఆరో గ్యకరమైన వాతావరణంలో పని చేయడం, శారీ రక సామర్ధ్యాన్ని, మానసిక ఆనందాన్ని మెరుగు పర్చుకోవడానికి, ఉద్యోగుల మధ్య స్నేహపూర్వ క వాతావరణం ఏర్పరుచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా, మనలో పోటీతత్వంను, ఓటమి నుండి గెలుపు కు అవసరమైన సమిష్టితత్వంను పెంచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.బెటాలియన్ కమాండెంట్ మలికా గార్గ్,మాట్లాడుతూ పోలీ సు ఉద్యోగుల్లో విధుల నుండి కాస్తా ఉపశమ నం కల్పించేందుకు సంవత్సరాంతంలో ప్రతీ బెటాలియన్, పోలీసు యూనిట్స్ స్పోర్టు అండ్ గేమ్స్ మీట్ నిర్వహించుకోవడం ఒక మంచి సంప్రదాయంగా వస్తుందన్నారు. బెటాలియన్ పోలీసులు వేరు వేరు ప్రాంతాల్లో విధులు నిర్వ హిస్తుంటారని, ఈ క్రీడల కారణంగా అందరూ ఒక చోటకు చేరుకొని, సమిష్టిగా కలిసి పని చే సేందుకు తగిన స్ఫూర్తిని మనకు అందిస్తాయ న్నారు. ప్రతీ ఒకరు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, శారీర క సామర్ధ్యాన్ని మెరుగుపర్చు కొనేందుకు ఎక్స ర్సైజ్ చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నక్సలిజం తీవ్రమైన ప్రభావం చూపిన కాలంలో వారి తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రించు టలో భాగంగా 31 మంది బెటాలియన్ పోలీసు లు వివిధ సందర్భాల్లో తమ ప్రాణాలను కోల్పో యిన ఘనమైన చరిత్ర ఉందని, అటువంటి బెటాలియన్ లో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందని కమాండెంట్ మలికా గార్గ్ అన్నారు. 36 వ వార్షిక క్రీడలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ మరి యు ఇతర పోలీసు అధికారులు గాలిలోకి బె లూన్లును ఎగురవేసి, వార్షిక క్రీడలను ప్రారం భించారు. 5 వ బెటాలియన్ వివిధ కంపెనీలకు చెందిన తొమ్మిది జట్లుకు ఆర్.ఎస్.ఐ.లు నాయ కత్వం వహించగా, ఆయా జట్లకు చెందిన పోలీ సు సిబ్బంది తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తున్నా రు. ప్రారంభం రోజున నిర్వహించిన 800 మీట ర్లు వరుగు పందెం, షాట్ ఫుట్, జావెలిన్ త్రో, బాస్కెట్ బాల్, క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలి చిన పోలీసు సిబ్బంది, జట్లకు జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్, కమాండెంట్ మాలిక గార్గ్ అభినం దించి, విజేతలుగా మెడల్స్, జ్ఞాపికలను, సర్టిఫి కేట్స్ ను ప్రదానం చేసారు.క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో వివిధ పోలీసు జట్లు నిర్వహించిన మార్చ్ పాస్ట్ ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టు కోగా, ఈ పోటీల్లో క్రీడా స్ఫూర్తితో వ్యవహరిస్తా మని, విధులను అంకిత భావంతో నిర్వర్తిస్తా మని పోలీసు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసారు. ఈ క్రీడా పోటీల ప్రారంభ వేడుకలకు మహేష్ వ్యా ఖ్యాతగా వ్యవహరించారు.అంతకుముందు బెటాలియన్ పరేడ్ గ్రౌండ్లో రిన్నోవేట్ చేసిన డయాస్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, కమాం డెంట్ మాలిక గార్గ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు.ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అడిషనల్ కమాండెంట్ లక్ష్మీ నారా యణ, అసిస్టెంట్ కమాండెంట్ బాపూజీరావు, రమణమూర్తి, శ్రీనివాస్, గోపాలకృష్ణ, రిజర్వ ఇన్స్పెక్టర్లు జి.రవీంద్ర, ఎం.శ్రీనివాసరావు, దానయ్య, నూకరాజు, దామోదర్, కే.కే.ఎం. రాజు, కేశవరావు, చంద్ర మోహన్, ఎ.శ్రీనివాస రావు, సుధాకర్ బాబు,చంద్రశేఖర్, సమర్పణ రావు, ఎన్.గణేష్, ఎఓ శోభారాణి, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యాలయాల్లోని మౌలిక సమస్యలు పరిష్కరించాలి

- గిరిజన ఆశ్రమ హాస్టల్లో విద్యార్థుల మరణాలను అరికట్టాలి
- ఎస్ఎఫ్ఐ మండల మహాసభ జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 14:–** గిరిజన ఆశ్రమ హాస్టల్లో మౌలిక సమస్యలు పరిష్కరించాలని విద్యార్థిని విద్యార్థుల అకాల మరణాలను అరికట్టాలని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్, డిమాండ్ చేశారు శనివారం చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన భారత విద్యార్థి ఫెడరేషన్ మండల మహాసభ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గిరిజన ఆశ్రమ వసతి గృహాల్లోని సమస్యలను ఉద్దేశించి మాట్లాడారు గత రెండు సంవత్సరాలుగా విద్యార్థినీ విద్యార్థులు వసతి గృహాల్లోని పోషకాహార లోపంతో లేదా పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్యంతో అకాల మరణాలు చెందారని ఇది విచారకరమైన చర్యాని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు విద్యకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవంగా విద్యాలయాల్లో పరిస్థితులు దయనీయమైన విగా ఉన్నాయని విద్యార్థుల విద్యార్థినుల సౌకర్యాలు సక్రమంగా లేవని వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలు లేరని అన్నారు. దానివల్ల ఏ చిన్న అనారోగ్య పరిస్థితులు వచ్చిన కనీసం ప్రథమ చికిత్స కు కూడా నోచుకోకుండా మరణాలు సంభవిస్తున్నాయని దాన్ని అరికట్టాలని విద్యార్థి సంఘాలు అనేకమార్లు నిరసనలు పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వంగానే సంబంధిత అధికారులు గానీ చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు అంతేకాకుండా చాలీచాలని వసతులతో త్రాగునీటి సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఆరోపించారు ఇదేకాక వసతి గృహాల్లోని మెనూ సక్రమంగా అమలు కావడం లేదని దానికి సంబంధించిన మండల వసతి గృహాల పర్యవేక్షణ అధికారుల లోపం స్పష్టంగా కనబడుతుందని విమర్శించారు ఎందుకిలా జరుగుతుందని ప్రశ్నించారు ఏకలవ్య పాఠశాలలో ఇతర భవనాలలో విద్యార్థులను పెట్టి నడుపుతున్నారు తప్ప కొత్త భవనాలకు నోచుకోవడం లేదని కొత్త పేర్లు పెట్టి భావన భవన నిర్మాణాలు ఎందుకు చేయలేకపోతున్నారు విద్యకు కేటాయించిన బడ్జెట్ నిధులు ఏమైపోతున్నాయి అని నిలదీశారు అంతేకాకుండా ఇప్పటికే రాష్ట్రంలోనే 191 గురుకుల పాఠశాలల్లోని ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న 1633 మంది ఉపాధ్యాయులను సమస్య వలయాల్లో నెట్టేసి వారు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విద్యార్థులకు అన్యాయం చేయడమేనని అన్నారు అందుకోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వసతి గృహంలోని ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని మెనూ సక్రమంగా వసతి గృహాల్లో అమలయ్యేలా చూడాలని ఏ విద్యార్థినికి విద్యార్థికి అన్యాయం జరిగిన వసతి గృహాల వార్డెన్లపై చట్టపరమైన చర్య తక్షణమే తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం అనంతరం ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి హాజరైన పాంగి జీవన్ కృష్ణ ఆధ్వర్యంలో మండల మహాసభ లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది మండల కార్యదర్శిగా పాంగి సంతోష్ అధ్యక్షులుగా కొర్ర రాజు ఎస్ఎఫ్ఐ మహిళా కన్వీనర్ గా కె నిర్మల మరియు 15 మంది మండల కమిటీలు గా ఎన్నికయ్యారు.




# పెదగూడలో సీసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి పనులు ప్రారంభించిన సర్పంచ్



**జిల్లా పరిషత్ నిధులు15 లక్షలు కేటాయించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్.**

**100 మీటర్ల సీసీ రోడ్డు, 200 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి పనులు ప్రారంభం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 14.** పంచాయతీ అభివృద్దే నా లక్ష్యం అంటున్న పెదగూడ సర్పంచ్ మండి బాబురావు. తమ పంచాయతీలో అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలసి జిల్లా పరిషత్ నిధులు 25 లక్షలు పంచాయతీ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేయించారు. శనివారం పెదగూడ పంచాయితీ సర్పంచ్ మండి బాబురావు పాత్రికేయులతో మాట్లాడుతూ.. పెదగూడ కేంద్రంగా జిల్లా పరిషత్ నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. గతంలో సీసీ రోడ్డు సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున సమస్యను తమ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. ఆమె స్పందిస్తూ గ్రామంలో పర్యటించి రోడ్డును, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, జిల్లా పరిషత్ నిధులు 15 లక్షలు కేటాయించి 100 మీటర్లు సీసీ రోడ్డు, 200 మీటర్లు డ్రైనేజీ నిర్మాణానికి ఇటీవల ఆమె శంకుస్థాపన చేశారని, దీంతో శనివారం నిర్మాణ పనులు ప్రారంభించామని సర్పంచ్ బాబురావు తెలిపారు. తమ పంచాయితీలో నిధులు కేటాయించిన ఛైర్ పర్సన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని, పంచాయితి అభివృద్దే తన లక్ష్యం అన్నారు. పంచాయతి పరిధిలో గల గ్రామాలలో త్వరలోనే అభివృధి పనులు చేపట్టుటకు కృషీ చేస్తానన్నారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా చైర్పర్సన్ సుభద్ర తో మాట్లాడి గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీ కల్పించినందుకు సర్పంచ్ బాబురావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి రవి, గణపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ తో కేసుల సత్వర పరిష్కారం




**కురుపాం / పార్వతీపురం, (డిశంబర్ 14):** జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.దామోదరరావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జిల్లా జడ్జి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరిగిందన్నారు. లోక్ అదాలత్‌తో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలను వేగవంతం చేయడం, సామరస్యపూర్వక పరిష్కారాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకున్నామని జడ్జి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి, సమర్ధవంతమైన న్యాయాన్ని అందించాలనే లక్ష్యంతో లోక్ అదాలత్ పని చేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాహ, ఆస్తి వివాదాలు, మోటారు ప్రమాద క్లెయిమ్‌లు, భూసేకరణ, పరిహారం, సర్వీస్ మరియు లేబర్‌కు సంబంధించిన కేసులతో సహా సెటిల్‌మెంట్ అంశాలను కలిగి ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంతో దూరం నుండి కక్షిదారులు కోర్టులకు వస్తున్నారని, లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం వల్ల వారికి మానసిక వత్తిడి తగ్గడమే కాకుండా, ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. ఇలాంటి లోక్ అదాలత్ కార్యక్రమాలను ప్రతీ కక్షిదారుడు సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న కేసుల నుండి విముక్తి పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమం ద్వారా సీనియర్ లాయరు గంటా అబ్బాయి కుటుంబ ఆస్తుల తగాదాను రాజీ చేసామని లాయరు టి. జోగారావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్య జాస్పిన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస రావు, లోక్ అదాలత్ సభ్యులు ఎమ్.వెంకటరమణ, ఎస్.క్రిష్ణ, కె.బాపూజీ,

జి. లక్ష్మణ రావు, ఆర్. గంగరాజు అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో సజావుగా నీటి సంఘాల ఎన్నికలు.



**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 14:**నీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగాయని ఎన్నికల అధికారి కే శ్రీనివాస్ నాయుడు తెలియజేశారు. తుంపాడ నీటి సంఘం పరిధిలో ఆరు టెరిటోరియల్ కాంస్టిట్యూన్సీలు ఉన్నాయని శనివారం తుంపాడ నీటి సాగునీటి సంఘం ఎన్నికలు సచివాలయంలో టెరిటోరియల్ కాంస్టిట్యూన్సీ వారిగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఒకటవ టెరిటోరియల్ కాన్షియన్సీ కి ముదువ కళ్యాణ్ కుమార్,2) కి గుడుసా సూర్యనారాయణ, 3)ముదువ మోహన్ బాబు, 4) ముదువ లక్ష్మీ కొండమ్మ, 5) దూరు అచ్చమ్మ, 6)దూరు వెంకటరమణ ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులలో దూరు.వెంకటరమణ అధ్యక్షుడిగాను,

ముదువ.కళ్యాణ్ కుమార్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికైన అభ్యర్థులకు ఎన్నిక పత్రాలను అందజేశారు.పాడేరు తాహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు, ఎస్ఎంఎస్.డీ ఈ ఆర్.నాగేశ్వరరావు ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లావ్యాప్తంగా 84 సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 80 సాగునీటి సంఘాలకు ఎన్నికల జరిగాయి.

4.సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికల జరిగిన సాగునీటి సంఘాలలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని డి.ఈ.ఆర్ నాగేశ్వరరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ బొర్రా.నాగరాజు

ఉపాధ్యక్షులు. ముడివ.కళ్యాణ్ కుమార్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చేతనైతే రైతుసమస్యలపై అసెంబ్లీలో గళమెత్తండి...!

**ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కు రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హితవు**



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 14:**రైతు సమస్యలపై రోడ్లమీద అరిస్తే సరిపోదని, చేతనైతే ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అసెంబ్లీకి వెళ్లి రైతు సమస్యలపై గళమెత్తాలని బిజెపి నేత, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హితవు పలికారు. శనివారం మండలానికి విచ్చేసిన ఆయన స్థానిక నేతలు మేడిబోయిన చక్రరావు, గాలి దేవుడు, అలాగే పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ల బుచ్చిరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా వెంకటేశ్వర్లుదొర, రంపచోడవరం నియోజవర్గ బిజెపి కన్వీనర్ ఈకా బుల్లి కొండలదొర లతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ – రైతు సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, అలాగే సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని వివరించారు. గత ఐదేళ్లలో రైతులకు ఏమీ చేయలేని వైసీపీ నేతలు, ఇప్పుడు రోడ్లపై ధర్నాలకు దిగుతూ ప్రజలను, ముఖ్యంగా రైతులను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టిన వైసీపీ ప్రభుత్వం అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుందని గుర్తు చేశారు. ఐదేళ్లు ఏమీ చేయలేని వైసీపీ నేతలు ఇప్పుడు రోడ్లెక్కి డ్రామాలాడినా పట్టించుకునే నాధుడు లేడని ఆయన ఎద్దేవా చేశారు.

# నీటి ఎన్నికలో రెండు అధ్యక్ష,ఉపాధ్యక్ష పదవులు టీడీపీకే,రైతు ఆర్థిక అభివృద్ధి కోరే నాయకుడు చంద్రబాబే రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**పాడేరు, పెన్ పవర్ డిసెంబర్14.**హుకుంపేట మండలంలో రైతు సంస్థ నీటి వినియోగదారుల ఎన్నికలో కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువు అధ్యక్షులుగా కీల్లో కృష్ణ,ఉపాధ్యక్షులుగా కొర్ర దామోదర్ నాలుగురు సభ్యులు ఏకగ్రీవంగా టీడీపీ కైవసం చేసుకుంది అలాగే అడ్డుమండ అధ్యక్షులుగా మజ్జి కైలాష్ రావు ఉపాధ్యక్షులుగా ఒలేసు బొంజుబాబు నాలుగురు సభ్యులను తెలుగుదేశం ఏకగ్రీవంగా ఎన్నుకోన్న అభ్యర్థులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని పూలమాల వేసి సన్మానించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడెనని వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోన్న పరిస్థితి లేదని రైతు సంస్థ నీటి సంఘం ఎన్నికలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్,కొట్నాపల్లి ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, రాపా మాజీ సర్పంచ్ శతక.బొంజుబాబు,కుమాడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు,బ్యాంకు కోపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, శోభా ధర్మ,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మురళి, టీడీపీ యువ నాయకులు కామేష్, లక్ష్మణ్,రాజు,స్వామి,టీడీపీ మహిళల ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దగ్గరుండి వీధిలైట్లు వేయిస్తున్న సర్పంచ్ వనపల కాసులమ్మ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ దగ్గరుండి వీధి బలుపులను వేయించారు. పాడైపోయిన బలుపులను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ బలుపులను సర్పంచ్ కాసులమ్మ దగ్గరుండి వేయించారు. పంచాయతీలోని అన్ని గ్రామాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పొత్తూరు సోమలమ్మ, కొర్ర రఘునాధ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి, రఘు వంశీ, నర్సీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య వైసిపి కార్యకర్తకు శివప్రసాద్ చేయూత



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 14:**ఎప్పుడు, ఎవరికి, ఏ ఆపద సంభవించినా ' నేను సైతం' ఉన్నానంటూ చేతనైన సాయం అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటూ నూటికో కోటికో ఒక్కరుగా నిలుస్తున్న అరకు మాజీఎంపీ గొడ్డేటి మాధవి భర్త శివప్రసాద్ సారు, తాజాగా మరొకరికి సాయం అందించి తన సేవా నైజాన్ని మరోసారి చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లికు చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ దూడస్మిత్ ను శనివారం పరామర్శించిన అరకు మాజీ ఎంపీ మాధవి భర్త నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ శివప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఇంకా అనారోగ్యంతో బాధపడుతున్న స్మిత్ కి తోడుగా ఉంటానని భరోసానిచ్చారు.

అదేవిధంగా తదుపరి చికిత్సకి, మందులకు తనవంతు సహాయం అందిస్తానని బాధితుడు స్మైత్ కు శివ ప్రసాద్ ధైర్యం చెప్పారు. కాగా ఇది తెలిసిన పలువురు అరకు మాజీ ఎంపీ మాధవి, ఆమె భర్త శివప్రసాద్ సేవా తత్పరతను, మానవతా దృక్పథాన్ని కొనియాడుతున్నారు.

## ప్రశాంతంగా నీటిసంఘం ఎన్నికలు...!



**● ఏడు చోట్ల టిడిపి, ఒకచోట వైసిపి మద్దతుదారులు గెలుపు**

**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 14:**శనివారం మండలంలోని 8 నీటి సంఘాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, స్థానిక తాసిల్దార్ పర్యవేక్షణలో ఎనిమిది చోట్ల అధికారులు ప్రశాంతంగా జరిపించారు. మండలంలో 8 నీటి సంఘాల%ఎబ% ఎన్నికలు జరగగా కూటమి ప్రభుత్వం ఏడు ఏకగ్రీవంగా గెలిపించుకోగా, వైసీపీ నేత ఎంపీపీ బడుగు రమేష్ స్వగ్రామమైన కించవానిపాలెం లో మాత్రం తాము సూచించిన వ్యక్తులే గెలుపొందినట్టు ఎంపీపీ రమేష్ తెలిపారు. కూటమి నేత తోట దొరబాబు మాత్రం కించవానిపాలెం కూడా కూటమి గెలుపొందిందని, జనసేన మద్దతుదారు చైర్మన్గా గెలిచినట్టు ప్రకటించారు. కాగా కొయ్యూరు, గంగవరం, ములకలపాడు,గుడ్లపల్లి లుబర్తి,రామన్నపాలెం శరభన్నపాలెం టిడిపి మద్దతుదారులు గెలుపొందినట్టు టిడిపి నేతలు ప్రకటించారు. బిజెపి మద్దతుదారు శరభన్నపాలెం వైస్ చైర్మన్ ని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇది మండలంలో కూటమి ప్రభుత్వానికి తొలి విజయమని ఇకనుంచి మండలంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లోను, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించనుందని, ఇక వైసిపి పతనం ప్రారంభమైనట్టేనని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మాజీ ఎంపీపీ గొలిసింగిసత్యనారాయణ. మేడిబోయిన చిన్న.గూడెం లక్ష్మణ్ తదితరులు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా శనివారం మండలంలో జరిగిన నీటి సంఘాలు ఎన్నికలు తాసిల్దార్ ప్రసాద్, మండల ఎన్నికల ప్రత్యేక అధికారి రామకృష్ణ( ఎస్ఎంఐ) పర్యవేక్షణలో ఎన్నికల అధికారులు సాయికృష్ణ (అర్దబ్ల్యూఎస్), రాంబాబు (ఎంఈఓ), విజయకుమారి (సిడిపిఓ), కుమారస్వామి (డి టి), గోవింద్ (హౌసింగ్ఏఈ), ఉమాదేవి (ఏఓ), శ్రీవిద్య (ట్రైబల్ వెల్ఫేర్) ఆధ్వర్యంలో స్థానిక వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది సమక్షంలో ప్రశాంతంగా ముగిశాయి.

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి దుచ్చరిపాలెం గ్రామంలో గరువు వీధిలో పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ వాటర్ ట్యాంక్ నిర్మించడం వలన గ్రామస్తులందరికీ మంచినీటి సమస్య తీరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొబ్బిలి వెంకటరావు, పి.చంటిబాబు. గ్రామస్తులు గుంటా లక్ష్మణ్, జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వంపూరు గంగులయ్యను మర్యాదపూర్వక కలిసిన దొడ్డికొండ గ్రామ యువకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీకి చెందిన దొడ్డికొండ గ్రామ యువకులు వసుపరి పొన్నాలు,జూర్రా రమణ బాబు అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్యను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. చింతపల్లి లోని ఒక కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ వంపూరు గంగులయ్యను గ్రామ యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణకు మాతృవియోగం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రీ సర్వే డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న దుమంతి సత్యనారాయణ యొక్క మాతృమూర్తి శనివారం సాయంకాలం కొయ్యూరులో వారి స్వగృహమందు ఆకస్మికంగా మృతి చెందారు.దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.ఆదివారం కొయ్యూరులో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



# లోక్ అదాలత్ ద్వారా సత్వరన్యాయం బాధితులకు






● జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగేశ్వరరావు

**విశాఖ దక్షిణం,పెన్ పవర్,విశాఖపట్నం డిసెం బర్ 14** :దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ల ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని, ఇలాంటి వేదికలను కక్షిదారులు తప్పక సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధా న న్యాయమూర్తి, నాల్గో అదనపు %ఒ% సెషన్స్ జడ్జి ఎం. నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాధితు లకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు గాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిత్యం పని చేస్తోందని గుర్తు చేశారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శని వారం ఉదయం జరిగింది. జిల్లా కోర్టు ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే న్యాయ వ్యవస్థ అంతిమ లక్ష్యమ ని, ఆ దిశగా న్యాయమూర్తులు సేవలందిస్తున్నా రని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాధితు లకు అండగా నిలుస్తూ న్యాయ సహాయం అంది స్తోందని గుర్తు చేశారు. లోక్ అదాలత్ లాంటి వేదికల్లో పౌర శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి పరిధి లోని రాజీకాగలిగిన కేసులు, మోటారు ప్రమాదాల కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కారానికి వస్తాయ న్నారు. ప్రభుత్వ సంస్థలు, బీమా కంపెనీలు, బ్యాంకు లు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, కక్షిదారులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకోవా లని ఈ సందర్భంగా హితవు పలికారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ,శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ జి. వల్లభ నాయుడు, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. రాధారత్నం, బార్ అసోసియేషన్ కార్యదర్శి డి. నరేష్ కుమార్, ఇతర న్యాయమూర్తులు, న్యా యవాదులు, కోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యంతో కిశోర బాలల సంరక్షణకు కృషి





**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 14** :పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు మల్కాపురం పరిధిలో ఉన్న మరిడిమాంబ కల్యాణ మండ పంలో చైతన్యంతో కిశోర బాలల సంరక్షణ కార్య క్రమాల ద్వారా 'కిశోర బాలిక వికాసం' అనేది సాకారం కాగలదని సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ (ఐసీడీఎస్) సంచాలకులు డాక్టర్ జయదేవి అ న్నారు.పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు మల్కా పురం పరిధిలో ఉన్న మరిడిమాంబ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన కేబీవీ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ,బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం 18 సం?ల లోవు ఆడపిల్లలకు, 21 సం?ల లోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం బాల్య వివాహానికి అనుమతించినా, ప్రో త్సహించినా, నిర్వహించినా,బాల్య వివాహా నికి హాజరైన వారందరూ నిందితులుగా పరిగణించ బడతారు అని అన్నారు నేరానికి గాను గరిష్టం గా 2 సంవత్సరాలు వరకు జైలు శిక్ష లేదా లక్ష రూపాయిల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయి. బాలికల తల్లిదండ్రులకు వివరించారు చిన్న వయస్సులో గర్భం దాల్చు ట, వ్యక్తిగత ఆరోగ్యం పై ప్రభావం పుట్టే బిడ్డ బరువు తక్కువగా ఉండడం, గర్భస్రాసం జరిగే అవకాశాలు ఎక్కువ భార్యాభర్తల మధ్య సత్సం బంధాలు, ఆవగాహన ఉండదు అని పేర్కొన్నా రు,చదువు మధ్యలో అగిపోవుట, మంచి భవి ష్యత్తు కోల్పోవుట నైపుణ్యం సంపాదించలేక పోవుట,జీవితం పట్ల సరియైన నిర్ణయాన్ని, తీసుకోలేరు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలోఎం.ఈ.వో త్రినాథరావు, ఐసీడీఎస్ ప్రతినిధులు రమణకుమార్, శ్రీలత, సూపర్వైజర్ వర లక్ష్మి, లలితకుమారి, ఏపీడీ కృపానందరావు, తదితరులు ప్రసంగించారు. సదసుస్సులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులు బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చెక్కల మద్ది,గుమ్మిరేవుల నీటి సంఘాలకు ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో చెక్కల మద్ది, గుమ్మిరేవుల నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చెక్కల మద్ది ఎన్నికల అధికారిక వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు, గుమ్మిరేవుల ఎన్నికల అధికారిగా ఈవోపీఆర్డి పాపారావు వ్యవహరించారు. చెక్కల మద్ది నీటి సంఘం అధ్యక్షునిగా గొర్లే బసవయ్య గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా గొర్లె రామయ్య ఎన్నికయ్యారు. అలాగే గుమ్మిరేవుల నీటి సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా ముర్ల నీరేంద్రం, ఉపాధ్యక్షులుగా ముర్ల గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. నీటి సంఘం ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు ఉపాధ్యక్షులకు, కమిటీ సభ్యులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ధృవపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సీతారాం, ఎన్నికల అధికారులు మధుసూదన్ రావు ఈవో పిఆర్డి పాపారావు, డి డి ఓ సెక్రెటరీ రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు, కమిటీ సభ్యులకు కూటమి నాయకులు ముక్కలి రమేష్, పోతురాజు,గోవిందా రాజు,శోభ జగన్, పాండురాజు, కొండలరావు, పోతురాజు కృష్ణారావు, బైసెట్టి సుందర్రావు, శెట్టి వెంకటేష్, పోతురాజు కృష్ణ, దారకొండ ఎంపీటీసీ మాడి రామన్న, నడిగట్ల భూషణం,గొల్లోరి బొందు, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కార్యక్రమానికి సీలేరు ఎస్సై రవీంద్ర శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షించారు.





# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, డిసెంబరు 14 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# అన్నవరం లో 15 ఎకరాల గంజాయి తోటలు ధ్వంసం...!

గ్రామస్తుల సహకారంతో గంజాయి తోటలు ధ్వంసం చేసిన వార్డు మెంబర్ సంజీవ్



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 14:** గంజాయి పంటలు పండించి రవాణా చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని, వాటికి బదులుగా ప్రత్యామ్నాయంగా వేరే పంటలు వేసి సాగు చేసుకోవాలని సంజీవ్అన్నారు. మండలంలోనిఅతి మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధిలో అన్నవరంగ్రామ గిరిజన రైతులకు బూదరాళ్ల పంచాయితీ వార్డ్ సభ్యులు సంజీవ్ (సూపర్ సర్పంచ్) సంజీవ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయనమాట్లాడారు...గంజాయి పండించడం, క్రయవిక్రయాలు చేయడం చట్టరీత్యా నేరమని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, సుమారు 15 ఎకరాల్లో సాగుచేసినటువంటి గంజాయి తోటలను గ్రామస్థులందరి సహకారంతో ధ్వంసం చేసి, పెట్రోల్ పోసినిప్పంటించారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు సాగు చేసుకునేందుకు విత్తనాలుపంపిణీచేస్తుందన్నారు.

# గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీ

ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 14.**గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలపై మండల కేంద్రంలో జరిగిన శనివారపు సంతలో ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాల అనర్ధాలపై పాఠశాల విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి స్థానిక పోలీస్ స్టేషన్ జంక్షన్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి గంజాయి వద్దు అని పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. గంజాయి సాగు చేయటం విక్రయించటం చట్టరీత్యా నేరమని, యువత డ్రగ్స్, మత్తు పానీయాలు, గంజాయి సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని అన్నారు. గంజాయి డ్రగ్స్ సేవించడం ద్వారా మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వాటిని పూర్తిగా విడిచి పెట్టాలని ఆయన సూచించారు. గంజాయి సాగు చేసినా, విక్రయించిన, రవాణా చేసిన పోలీసులకు చిక్కితే పీడీ యాక్ట్ నమోదు చేసి ఆస్తులు జప్తు చేస్తున్నామని అన్నారు. గంజాయి సాగు రవాణా చేసి పోలీసులకు చిక్కి జైలు పాలు అయితే మీ కుటుంబాల చిన్నాభిన్నం అవుతుందని, ప్రతి ఒక్కరు వాటికి దూరంగా ఉండాలని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ు

# ఆదిత్యలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం




**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 14 :** స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నందు డిసెంబర్ 14వ తేదీ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి యి వి యల్ నాయుడు మాట్లాడుతూ భారతదేశపు ప్రజలలో ఇంధనం పొదుపు ప్రాముఖ్యత తెలుపడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె కరుణ మాట్లాడుతూ ఇందనా పరిరక్షణ పొదుపు, ఆవశ్యకత అనే అంశంపై తమ కళాశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన టి.జాబిలి ద్వితీయ బహుమతి సాధించిన సిహెచ్ నిర్వితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి నాగ శ్రీకాంత్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేఖ దేవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గో, వృషభ కళ్యాణం.

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**లోక కళ్యాణం, పశుసంపద వృద్ధి, దేశ క్షేమం కోరుతూ ఆలమూరు మండలం పెదపళ్ళలో శనివారం గో వృషభ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వృషభం తరపున పెదపళ్లకు చెందిన ఉండమట్ల రాంబాబు,వెంకట పద్మావతి దంపతులు, గోవు తరపున రామచంద్రపురం మండలం మెల్లూరుకు చెందిన మాగాపు శ్రీనివాస్, అగ్నిజ్యోతి దంపతులు తల్లితండ్రులుగా (కళ్యాణ కర్తలుగా) వ్యవహరించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య శాస్త్రోక్తంగా రుత్వికులు కళ్యాణాన్ని జరిపించారు. ఆవుకు, ఎద్దుకు మంగళ స్నానాలు చేయించి, పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలుగా అలంకరించి, బాసికాలు కట్టి ఉదయం 8.03 నిమిషాలకు సుముహూర్తంలో జీలకర్ర, బెల్లం పెట్టించారు. తదుపరి తాళి కట్టడం, తలంబ్రాలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృషభానికి శంఖు, చక్రం అచ్చు వేసి వదిలారు. గో, వృషభ కళ్యాణం సందర్భంగా ఉండమట్ల రాంబాబు దంపతులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెదపళ్ళ, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులు, భక్తులు వచ్చి గో, వృషభ కళ్యాణాన్ని తిలకించి, అన్నప్రసాదాలు స్వీకరించారు.

# ఏఐసీసీ, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్





**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 14 :**ఆల్ ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ , మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఏఐసీసీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు ఏఐసీసీ ప్రెసిడెంట్ రిక్కీగూటం, (డాక్టర్ సుధానంద గైనికాలజిస్ట్ మహాత్మా గాంధీ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులు పాటు, వివిధ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ అధ్యక్షులు రిక్కీగూటం, డాక్టర్ సుధానంద పేర్కొన్నారు. శనివారము పిఠాపురం మండలం జములపల్లి గ్రామంలో గల కల్యాణ మండపం ఆవరణలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా రిక్కీ గూటం మాట్లాడుతూ సోమవారం నాడు కొవ్వాడ,నర్సీపట్నం తో పాటు పలు ప్రాంతాలలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్లో ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు పరీక్షలు చేయించారు. డాక్టర్ సుధా నంద ,డాక్టర్ భావన ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. అదేవిధంగా సిరి డెంటల్ క్లినిక్ దృష్టి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో దంత, కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రీనా ప్రేస్సీ , సి. ఎమ్. సి. పిఠాపురం కంటి విభాగం వైద్య సిబ్బంది,మహాత్మా గాంధీ హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది, పీ శ్రీను బాబు,క్యాంపు కోఆర్డినేటర్ స్వాతి ,డా. జెస్ (ఫిజియోథెరపి) ,
డా. ఝాన్సి, జొవెల్ రాజు,దారా బుచ్చిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో ప్రశాంతంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 14 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అడ్డతీగల మండలంలో 8 నీటి సంఘాలు ఉండగా, వాటిలో ఐదు ఇంటికి మాత్రమే ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల ఆర్థరైజ్డ్ అధికారులు మైనర్ ఇరిగేషన్ ఏ.ఈ కే. శేఖర్ మద్ది గడ్డ రిజర్వాయర్ ఏ.ఈ హరి తెలిపారు. వివరాల్లోకెళ్తే అడ్డతీగల మద్ది గడ్డ రిజర్వాయర్ చెందిన రెండు నీటి సంఘాల్లో రెండు సంఘాలు కూడా ఏకగ్రీవంగా అయినట్లు, మద్దిగడ్డ రిజర్వాయర్ ఏ.ఈ హరి తెలిపారు. వీటిలో పాపంపేట నీటి సంఘానికి అడపా. నూకరాజు వైస్ ప్రెసిడెంట్ గా, కారు. వీరభద్రరావు. ఎల్లవరం నీటి సంఘం చైర్మన్ గా పడాల. జె గ్గరావు, వైస్ ప్రెసిడెంట్ గా గంజి. వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అడ్డతీగల మండలం దుచ్చెర్తి గ్రామంలో గల ఊర చెరువు సాగునీటి సంఘానికి తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు అయినా పల్లాల. చిన్న కొమిరెడ్డి, చైర్మన్ గాను వైస్ చైర్మన్ గా రెడ్డి ప్రోలు. లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కిమ్మూరు దొర ట్యాంకు సంఘానికి వీరంరెడ్డి. బ్రహ్మాజీ చైర్మన్ గాను వైస్ చైర్మన్ గా చిటికం. నాగలక్ష్మి, మట్లపాడు ఎమ్ఐ ట్యాంకు నీటి సంఘానికి బిరద. ఆదినారాయణ చైర్మన్ గాను వైస్ చైర్మన్ గా సింకోజి .వెంకటలక్ష్మి, ఎన్నికైనట్లు మైనర్ ఇరిగేషన్ ఏ.ఈ హరి తెలిపారు. కాగా 8 సంఘాలకు గాను, ఐదు సంఘాలకు మాత్రమే నామినేషన్లు వచ్చి గెలుపొందిగా మిగతా మూడు సంఘాలకు ఎవరు నామినేషన్ వేయలేదని, ఆయన తెలిపారు.కాగా ఎన్నికలు జరగని గుండు వారి పాలెం లోని ఊర ట్యాంక్ నీటి సంఘానికి, అలాగే దొంతుల వారి కాలువ నీటి సంఘానికి, తుంగమడుగులోని ముసలిమాను ట్యాంకు నీటి సంఘానికి ఎవరు నామినేషన్ వేయడానికి ముందుగా రాలేదని, ఎన్నికల అధికారి మైనర్ ఇరిగేషన్ ఏ.ఈ హరి తెలిపారు.

# తెలికిచెర్ల నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం.

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14 :**నియోజకవర్గం లోని నల్లజర్ల మండలం, తెలికిచెర్ల గ్రామంలో శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం అయింది. సభ్యులంతా కలిసి తమకు నచ్చిన రైతులను ఏకగ్రీవంగా ఎన్నుకొని తమ ఐక్యతను చాటుకున్నారు. నీటి సంఘం అధ్యక్షులుగా వంకిన రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా మేక రామకృష్ణ, సభ్యులుగా సిహెచ్.మహంకాళి, కే. నాగేశ్వరరావు, ఏ. వీరా వెంకటరావు, జి. వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అనంతరం వీరిని ఎన్ డి ఏ కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి చిట్టిబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సుంకర రామకృష్ణ, నాయకులు సుంకర సుబ్బారావు, రుద్ర శ్రీనివాస్, బండి సుబ్బారావు, గోపిశెట్టి అప్పలకొండ, ఎడవల్లి శ్రీను, మేక శ్రీనివాసరావు, ఆకుల శ్యామ్ వివేకానంద, జెడా సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికల్లో ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి ఏకగ్రీవం





**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 14 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరులశాఖ నీటి సంఘాల ఎన్నికల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గంలో పెందుర్తి మండలం మరియు సబ్బవరం మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘంలో ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి తరపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెందుర్తి మండలంలో లక్ష్మీపురం రాముడి చెరువు, సరిపల్లి పెద్దచెరువు, రాంపురం జాబివాని చెరువు, పీనగడి రాజు చెరువు, గొరపల్లి బసవని చెరువు, సత్యవాణి పాలెం రేవల్ల చెరువు, సబ్బవరం మండలంలో బోధ వలస నందమూరివాని చెరువు, నారపాడు తమ్మూరు చెరువు, భారత జంగాలపాలెం బడిబండ చెరువు, భట పెరయ్య దేవుడు చెరువు, పైడివాడ కమసల చెరువు, అమృతపురం ఆరప్ప చెరువు మరియు సిలకట్టు చెరువు, అయ్యన్నపాలెం భూదేవి చెరువు, అంతకా పెల్లి పెద్ద చెరువు, అమృతపురం రాజుచెరువు, మొగలి పురం నేరెళ్ల చెరువుల అధ్యక్షులను ఉపాధ్యక్షులను మరియు డైరెక్టర్లను సాలువాళ్ళతో సత్కరించి, అభినందించిన జనసేనపార్టీ ఉమ్మడి విశాఖపట్నం, రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు సబ్బవరం మండలం మరియు పెందుర్తి మండలంలో ఉమ్మడి ఎన్డిఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు ఈ యొక్క అభినందన కార్యక్రమంలో పాల్గొని, గెలుపొందిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు మరియు డైరెక్టర్లకు



శుభాకాంక్షలు తెలియజేశారు.

# సగర కులస్తుల ఆత్మీయ సమ్మేళన :







## సగర కులస్తుల సంక్షేమమే లక్ష్యం.

## సంఘం నాయకుడు జంపన వీరశ్రీనివాస్.

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 14: –** “:సగర “కులస్తుల సంక్షేమమే లక్ష్యంగా వేదికపై ఉన్న వారంతా తమ తమ పరిధిలో కృషి చేయాలని ఆ సంఘం నాయకుడు జంపన వీర శ్రీనివాస్ అన్నారు. సగర కులస్తుల ఆత్మీయ సమ్మేళనం శనివారం పెదబరడ పంచాయతీ కృష్ణాపురం గ్రామ సమీపంలోని ఎకో టూరిజం వద్ద ఆ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన సగర కులస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మన కులాన్ని నేను కానివ్వండి, వేదికపై ఉన్న నాయకులు కానివ్వండి కులాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక వేదికని ఎంచుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ రాజకీయం వేరు, కులం వేరని, రాజకీయంగా ముందుకు వెళ్ళి, దాన్ని కులానికి ఉపయోగపడేలా జీవోలు తీసుకువచ్చేందుకు గాని కులస్తులను చైతన్యవంతులను చేసుకునేందుకు కానీ మేము రాజకీయాల్లో మోబిలైజేషన్ అవుతున్నామన్నారు. సగర కుల అభివృద్దే మా అందరి ధ్యేయం.. సగర బిడ్డల భవిష్యత్తే మా అందరి లక్ష్యం, సగర జాతి మనుగడే మేము కోరుకునేదన్నారు. సగర కులస్తులం అని చెప్పుకునే సాహసం చేయలేకపోవడం వలననే పది లక్షల 50 వేల జనాభాగా ఉండే సగర కులం అధికారిక లెక్కల్లో రెండు మూడు వేలుగా లెక్కిస్తుండడం దురదృష్టకరమన్నారు. జిల్లాలు వేరైనా ఉమ్మడి అభ్యర్థిత్వాన్ని పోగొట్టుకోవద్దని ఐకమత్యమే బలమని సూచించారు. కులస్తులందరూ ఐకమత్యంతో మెలిగితే అనుకున్నవి సాధించుకోవచ్చని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అల్లూరి జిల్లా సగర కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గంను దుస్సాలువాలతో సత్కరించారు. అదే క్రమంలో నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు మెమెంటోలు అందజేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు షీల్డ్ లు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గజ్జల గణేష్, ఎడవల్లి భాస్కరరావు, నక్క శివరామకృష్ణ, గుర్రం రాజబాబు, నక్క రాంబాబు, పిండి సత్తిబాబు, రమణ, రాజు, కృష్ణ, రాజబాబు, ఎడాల బాలకృష్ణ సనిబోయిన ప్రసాద్, అధిక సంఖ్యలో సగర కులస్తులు పాల్గొన్నారు.

# రూ.2కోట్ల 50లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు..



● శంకుస్థాపన చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల





**పెందుర్తి, పెన్ పవర్, డిసెంబర్ 14 :** జీవీఎంసీ 97వ వార్డులో కార్పొరేటర్ వసంతా శంకరరావు సమక్షంలో సుజాతనగర్ టీచర్స్ లేఔట్, వెంకటాద్రి నగర్, గోపాలకృష్ణ నగర్, సప్తగిరినగర్ రోడ్, లక్ష్మీనగర్ మరియు వుడాకాలనీ ప్రాంతాలలో సుమారు రెండు కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. వీరితోపాటు వార్డ్ సీనియర్ నాయకులు సేనాపతి శంకరరావు, వార్డు అధ్యక్షులు సోమశేఖర్, ఐతి సింహాచలం నాయుడు, దాట్ల మధు, తయనాల మహేష్, అర్జున్ చౌదరి, డిబిఎల్ నాయుడు, ముక్క సంతోష్, ఆర్ఎస్ నాయుడు, స్థానిక నాయకులు మరియు కాలనీ అసోసియేషన్ పెద్దలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి మాస జయంతి







**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 14 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి మాస జయంతి సందర్భంగా శనివారం సాయంకాలం స్వామివారిని అమ్మవారిని ఆలయ మాడవీధుల్లో తిరువీధి సేవ ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు సారథ్యంలో అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో కోలాటాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి అమ్మవారులను ముస్తాబు చేసి, వాహనంపై అధిష్టింపజేసి సాయంత్రం సింహగిరి మాడవీధుల్లో తిరువీధి ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ఊరేగింపు ముందు కోలాటాల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు రుత్వికులు పారాయణకారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రైతుల కోసం 124 వారం కొనసాగుతున్న డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం

- సాయి ప్రియ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్







**గొల్లప్రోలు డిసెంబర్ 14 పెన్ పవర్ :** రైతన్న సుఖీభవ అంటూ కొనసాగుతున్న డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రమని సాయి ప్రియా సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ పేర్కొన్నారు. 124 వారాలు గా దూడల సంతకు వస్తున్న అమ్మకం కొనుగోలు దారులకు ఆకలి తీర్చుతున్న జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మరియు సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ అన్నసదుపాయ కేంద్రం శనివారం కూడా యథాతథంగా కొనసాగింది. పిఠాపురం దూడలసంత లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో అన్న ప్రసాదం 650 మంది స్వీకరించారు. డొక్కాసీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ఏర్పాటు చేసి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి కి దగ్గరయ్యారు. కందుల దుర్గేశ్ చేతులు మీదుగా ఏర్పాటయిన ఈ అన్నసదుపాయ కేంద్రం పలువురు ప్రసంసలు పొందుతుంది. నిత్యం ప్రతీ వారం వందలాది మంది అన్నప్రసాదం స్వీకరిస్తు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ లను దేవుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. అలాగే ఆయా హాస్పిటల్ కు వచ్చేఔట్ పేషెంట్లకు అన్నసదుపాయం కల్పిస్తున్నట్లు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ వ్యక్తిగత కార్యదర్శి మేకల కృష్ణ పాత్రికేయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల సీతారాం బాబు, నక్కామణికం, బొత్స శ్రీకాంత్, ఎద్దు రాజు, నాని, గణేష్, విప్పర్తి శ్రీను, అల్లం కిషోర్ పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల అధ్యక్ష పదవులు ఏకగ్రీవం.

**టీ నర్సాపురం, పెన్ పవర్, డిసెంబర్ 14 :** మండలంలో శనివారం నిర్వహించిన నాలుగు నీటి సంఘాలకు అధ్యక్ష , ఉపాధ్యక్ష పదవి ఏకగ్రీవం అయింది. టీ నర్సాపురం నీటి సంఘానికి అధ్యక్షుడిగా కొనకళ్ళ మోహన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా సాయిల శ్రీనుబి మక్కిన వారి గూడెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా దామిశెట్టి కేశవరావు, ఉపాధ్యక్షుడిగా



మక్కిన రామచంద్రరావుబితిరుమల దేవి పేట నీటి సంఘానికి అధ్యక్షుడిగా గండబోయిన అప్పలనారాయణ, ఉపాధ్యక్షుడు చింతపల్లి రామారావుబిఅప్పుల రాజు గూడెం నీటి సంఘానికి అధ్యక్షుడిగా తాళ్ల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా కుప్పాల శ్రీనుఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. వారితోపాటు ఒక్కోటి సంఘానికి మరో నలుగురు సభ్యులు ఎంపిక కాబడినట్లు తహసిల్దార్ టి సత్య సాయి బాబా తెలిపారు.

## ఘనంగా మందిర ప్రతిష్ట మహోత్సవం

- అనంతరం ఆరాధన



**టి.నరసాపురం, పెన్ పవర్, డిసెంబర్ 14:**
అల్లూరి సీతారామరాజు నగర్ లో శనివారం షాలేము మినిస్ట్రీస్ అధ్యక్షులు జి. జ్ఞాన్ రాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రార్థన మందిరాన్ని ఇంటింట సువార్త దండయాత్ర అధ్యక్షులు సిహెచ్ జాన్ బాబు, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు కురసం నిరీక్షణరావు ల చేతుల మీదుగా ఘనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో శాంతి, సమదానాలు నింపడానికి యేసుక్రీస్తు ప్రభువు, దేవుడే దీనుడై ఈ భూమిపై మనిషి రూపంలోజన్మించారని ప్రతి ఒక్కరూ తోటి వారితో ప్రేమను రాగాలతో తగ్గింపు మనసు కలిగి నడుచుకోవాలన్నారు. అనంతరంభక్తిశ్రద్ధలతో స్తుతి పాటలు పాడుతూ , స్తుతి ఆరాధన జరుపుతూ, విశ్వాసులకు విశ్వాసయేతరాలకు వాక్యాన్ని బోధించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సిహెచ్ రవికుమార్, తిమోతి, చిన్నారావు, రమేష్, ప్రసన్న కుమార్, అకుల, ఇస్రాయేలు, యేసుబాబు పలువురు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు తరలిరండి-రాము

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14:** గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో జరిగే నియోజకవర్గస్థాయి క్రిస్మస్ వేడుకలకు ఆసక్తి ఉన్నవారు తరలిరావాలని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొర్లపాటి రాము ఒక ప్రకటనలో కోరారు. దేవరపల్లి గ్రామ శివారులో గోపాలపురం వెళ్లే రహదారి ప్రక్కన ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆదివారం జరిగే ఈ వేడుకలకు నియోజకవర్గంలోని దైవ సేవకులు, దైవ దైవ సేవకురాళ్ళు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని కోరారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా దైవ సేవకులు చెప్పే వాక్యాలు, క్రైస్తవ గీతాలు విని తరించాలని అన్నారు. ప్రత్యేక ప్రార్థన అనంతరం అందరికీ భోజన సౌకర్యాలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు రాము తెలిపారు.

# విద్యుత్తును పొదుపుగా వాడుకుందాం

- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రాజెక్ట్ అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**
ఏజెన్సీలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో విద్యుత్తు పొదుపు చేద్దాం, భావితరాల వారికి వెలుగునిచ్చే విధంగా ప్రతి ఇంట్లో కరెంటు పొదుపు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయం నుండి ఏడు మండలాలకు సంబంధించిన ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లతో, లైన్మెన్ లతో, కార్యాలయ సిబ్బందితో కరెంటు పొదుపు వారోత్సవాలకు సంబంధించిన ర్యాలీని ప్రాజెక్ట్ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో ఈనెల 14వ తారీకు నుండి 20వ తారీకు వరకు కరెంటు పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు . ప్రతి ఇంట్లో కరెంట్ ఆదా చేసుకొనే బాధ్యత అందరి వినియోగదారులపై ఉందని అదేవిధంగా కరెంట్ ఆదా చేసుకున్న ఎడల కరెంటు బిల్లులు కూడా తక్కువ వస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఇంట్లో లైట్లు ఫ్యాన్లు వాడకం తగ్గించుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. కరెంట్ బిల్లు తక్కువ రావాలంటే ప్రతి ఇంట్లో ఎల్ఈడి బల్బులు వాడాలని ఆయన అన్నారు. విద్యుత్తు ఆదాతో కలిసి వచ్చే ఖర్చులు చాలావరకు ఉంటాయని ఆయన అన్నారు. నేటి సంకల్పం రేపటి వెలుగుల సహకారం కావాలని ఆయన అన్నారు. ఒక యూనిట్ విద్యుత్ పొదుపు, రెండు యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసినట్లేనని అదేవిధంగా ఇంటింట విద్యుత్తు పొదుపు ఊరూర వెలుగు, విద్యుత్తు ఆదా చేద్దాం, భావితరాలకు వెలుగునిద్దాం, విద్యుత్తును పొదుపు చేస్తే విద్యుత్తు ఉత్పత్తి చేసినట్లేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఇంధన పరిరక్షణ కమిషన్ ఇంధన శాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి ఇంట్లో విద్యుత్తును పొదుపు చేసి కరెంట్ బిల్లు తగ్గించుకోవాలని ఏజెన్సీ ప్రజలను ప్రాజెక్ట్ అధికారి కోరారు. అదేవిధంగా ఈ కరెంట్ పొదుపు ర్యాలీ ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్లోరకు వెళ్లి మానవహారం నిర్వహించి కరెంటు పొదుపు గురించి నినాదాలతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపి ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జున్ రావు, దివాకర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దొరబాబు, శ్రీనివాసరావు, పి. రాజు, సోమరాజు, శ్రీనివాసులు, లైన్ ఇన్స్పెక్టర్ యస్. బాపిరాజు లైన్మెన్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతం

**తాహాశిల్దార్ టీ. రాజేశ్వరరావు**



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:** ఆత్రేయపురం మండలంలో నీటిపారుదల సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. ఆత్రేయపురం మహాత్మ గాంధీ కాలేజీ, హై స్కూల్ లో ఎన్నికల అధికారిగా బి .కె.ఎస్.ఎస్.వి.రామన్, ఎంపీడీవో. సమక్షంలో ఎన్నికల్లో డబ్ల్యూ యు ఏ అధ్యక్షులుగా తోటకూర సత్తి రాజు ఉపాధ్యక్షులుగావేగేశ్న కాస్ట్ విశ్వనాథ్ రాజు
కొడవలి వెంకటరావు, బూపతిరాజు బలరామ రాజు, తోటకూర సత్తి రాజు, మట్ట పెద్ది రాజు
, ముదునూరి రామ కృష్ణ రాజు
, ముదునూరి సత్య నారాయణ రాజు, ఇందుకూరి ఆదినారాయణ రాజు, దండు వెంకట సుబ్బ రాజు, వేగేశ్న కాసి విశ్వనాద్ రాజు, పెనుమల్ల లక్ష్మీ నారాయణ, కట్ట చిన్న సత్యనారాయణ, మట్ట శ్రీనివాస్ రాజు.
వడ్డిపర్రు డబ్ల్యూ యు ఏ ఎం.పి.పి.యు.పి.పాఠశాల లో నిర్వహించిన ఎన్నికలలో ఎన్నికల అధికారిగా టి.రాజేశ్వరరావు తహసిల్దార్ సమక్షంలో అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా జుజ్జవరపు శ్రీహరి, నాదెళ్ల జగదీష్, వంక మహాలక్ష్మి, నాగిరెడ్డి వర ప్రసాద్
, మట్టా సత్యనారాయణ, జగ్గవరపు శ్రీ హరి, కలపూడి బ్రహ్మానందం, నిచ్చునకొల్ల శ్రీను
, భీపతి రాజుసత్యనారాయణ రాజు, పేరిచెర్ల సీత రామ రాజు, చిత్తూరి మురళీ కృష్ణ, కాంతిపూడి రామకృష్ణచౌదరి, తుంగ శివ ప్రసాద్, వంక మహాలక్ష్మి, అంకంపాలెం డబ్ల్యూ యు ఏ - కె.వి.ఆర్.ఎం.జెడ్.పి.పి.హై స్కూల్, లో ఎన్నికల అధికారి గా భార్గవ్ మహేష్ వ్యవసాయ అధికారి సమక్షంలో అధ్యక్షులుగా కరుటూరి నరసింహారావు ఉపాధ్యక్షులుగా బందేల శ్రీనివాస్, సభ్యులు ముదునూరి వి సత్యనారాయణ, చిత్తూరి శ్రీనివాస్
, కరుటూరి నరసింహారావు
, కరుటూరి శ్రీరామ సుబ్రహ్మణ్యం, కరుటూరి అర్జున రాగ్, ఆళ్ల హనుమంత రావు, నల్ల నానాజీ ప్రసాద్
, వంత్రపతి సూర్య నారాయణ, బందెల శ్రీనివాస్, వానపల్లి శేషగిరిరావు
, మల్లవరపు సత్య నారాయణ
, ఇంటాగుల సుబ్బారావు.
మెర్లపాలెం డబ్ల్యూ యు ఏ జెడ్.పి.పి.హై స్కూల్, ఎన్నికల అధికారిగా పి.పద్మలత, వ్యవసాయ అధికారిసమక్షంలో అధ్యక్షులుగాకల్లూరి పుత్ర సాయి రామ్, ఉపాధ్యక్షులుగాఆకుల శివ శంకర్, ముదునూరి సుబ్బ రాజు, మేడిధ సూర్య భాస్కర్ రాడ్ , తుము సత్య నారాయణ, కల్లూరి శ్రీనివాస్, ఏపుగంటి ప్రసాద్ , వేగిరౌతు బాపి రాజు, కల్లూరి పుత్ర సాయి రామ్, వేగిరౌతు శ్రీనివాస్, నడిపల్లి చంద్ర రాజు
, ముత్యాల కనక దుర్గా వర ప్రసాద్, ఆకుల శివ శంకర్ చింత బ్రహ్మ రెడ్డి, ప్రతి డబ్ల్యూ యు ఏ లో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగాయని ఆత్రేయపురం తాహాశిల్దార్ టి రాజేశ్వరరావు తెలిపారు.

## సైబర్ మోసాలు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



**కాకినాడ పెన్ పవర్ డిసెంబర్ 14 :** కాకినాడ ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ పి కిషోర్ కుమార్ ల ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ ఒకేషనల్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోడ్డు ఆక్సిడెంట్స్ ట్రాఫిక్ రూల్స్ పైన, సైబర్ నేరాలు గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించారు. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్క విద్యార్థి, స్టాఫ్ వారి కుటుంబ సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. తదుపరి సైబర్ మోసాల పై అవగాహనలో భాగంగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ , డిజిటల్ అరెస్టు, 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ జి.ఆర్.టి గ్రాండ్ లో వంటల పోటీలు

- న్యాయ నిర్ణేతగా ఇంటర్నేషనల్ చెఫ్ డాక్టర్ కె. దామోదరన్



**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 14 :** పాశ్చాత్య ధోరణికి అలవాటు పడి సాంప్రదాయవంటకాలు ఉనికి కోల్పోతున్న నేటి తరుణంలో అలనాటి పాకశాస్త్ర ప్రావీణ్యులు అందించిన తెలుగింటి ఘుమఘుమల వంటకాలను తిరిగి నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో హోటల్ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న కాకినాడ జి.ఆర్.టి గ్రాండ్ హోటల్లో మూడు రోజులపాటు అన్నగారి విందు భోజనం పేరుతో మహిళలకు వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ చెఫ్ డాక్టర్ కె.దామోదరన్ తెలిపారు. స్థానిక రామారావుపేట, రాజాట్యాంక్ ఎదురుగా ఉన్న జి ఆర్ టి గ్రాండ్ హోటల్లో అన్నగారి విందు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన తొలి వంటకం పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తక్కువ సమయం ఎక్కువ శక్తినిచ్చే పసందైనా అల్పాహారాన్ని తయారు చేసి ఆహుతులను మైమరిపించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవిదేశాలతోపాటు మనదేశంలో ఇతర రాష్ట్రాలలో పేరొందిన పాత తరం వంటకాలకు సంబంధించి మూడు రోజులు పాటు వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వెళ్ళడించ్చారు. ఈ పోటీలలో గెలుపొందినవారికి లక్షకు పైగా నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి ఆర్ టి హోటల్స్, రీసార్ట్స్ కార్పొరేట్ ఎగ్జిక్యూటీవ్ చెఫ్ సీతారామ ప్రసాద్. హోటల్ చెఫ్, మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడియాట్రిక్ న్యూరాలజి లో డా ఆర్ అన్విత కు జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్



**కాకినాడ. పెన్ పవర్ డిసెంబర్ 14 :** పిడియాట్రిక్ న్యూరాలజి లో డా ఆర్ అన్విత కు జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన అభినందన సభ లో డా ఆర్ ఎన్ బి చక్రపాణి డా ఆర్ సరస్వతి ల ద్వితీయ కుమార్తె డా అన్విత ని డా బొండ సూర్యారావు డా అడ్డాల సత్యనారాయణ లు ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా డా చక్రపాణి మాట్లాడుతూ" డా అన్విత చంటి పిల్లల వైద్య శాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) వారు నిర్వహించిన పిడియాట్రిక్ న్యూరాలజి సూపర్ స్పెషాలిటీ పరీక్షకోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష లో మొదటి ర్యాంక్ సాధించినదని ,
ఈ కోర్సు లో రెండు సీట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. డా అన్విత మాట్లాడుతూ" ఒక ప్రణాళిక ప్రకారం చదవడం, మంచి కోచింగ్ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఘనత సాధించానని అన్నారు.
డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" విద్యార్థులందరూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పాఠాలను ఇష్టపడి చదివినట్లయితే ఎంత గొప్ప విద్య అయినా వంటపడుతుందని అన్నారు.
డా బొండ సూర్యారావు మాట్లాడుతూ"విద్యార్థులు మొబైల్ ఫోన్ టివి వంటి వ్యాపకాలకి దూరంగా ఉన్నట్లయితే చాలా ఉన్నత స్థాయి కి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో డా సరస్వతి డా చిట్ల కిరణ్ డా భాస్కర్ తదితరులు పాల్గొని డా అన్విత కి శుభాకాంక్షలు తెలిపారు.

# శలపాక నీటి సంఘం అధ్యక్షునిగా తాడి మాచారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





**కాజులూరు,పెన్‌పవర్,డిసెంబర్14:**మండల పరిధిలోని శలపాక సాగునీటి సంఘం అధ్యక్షులుగా తాడి మాచారెడ్డి (రామారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా గరగ అర్జనరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రూపా శనివారం మీడియాకుతెలిపారు. ముందుగా ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి టీసీకి సంబంధించి ఎన్నికల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకే ఎన్నికల సిబ్బంది ,స్థానిక రైతుఓటర్లు ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.దీంతో గ్రామంలో సాధారణ ఎన్నికల వాతావరణం తలపించింది.గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు. 12 మంది టీసీలకు ఎన్నికల సిబ్బంధి ఎన్నికలు నిర్వహించగా,వారంతా నామినేషన్‌లు వేశారు.పోటీకి ఎవరూ నిలబడకపోవడంతో ఎన్నికల అధికారి వారిని విజేతలుగా ప్రకటించారు.1,నెంబర్ టీసీ ములకల సుబ్బారావు,2వ టీసీ మెంబర్ గరగ అర్జనరావు,3వ టీసీ మెంబర్ సలాది ధనమోహనరావు,4వ టీసీ మెబంబర్ కామిరెడ్డి చక్రరరావు,5వ టీసీ మెంబర్ దేగల వెంకట చక్రసతీష్, 6వ టీసీ మెంబర్ కామిరెడ్డి ఈశ్వరరావు,7వ టీసీ మెంబర్ యంటపల్లి అనంతలక్ష్మి,8వ టీసీ మెంబర్ పితాని సూరశేనుడు,9వ టీసీ మెంబర్ కొప్పిశెట్టి అప్పారావు,10వ టీసీ మెంబర్ నక్కా సూర్యనారాయణ,11వ టీసీ మెంబర్ దుర్యోదనుల గోగుల మూర్తి,12వ టీసీ (టెరిటోరియల్ కానిస్టెన్సీ) మెబంర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం 12 మంది టీసీలు కలిసి అధక్షులుగా తాడి మాచారెడ్డి (టిబిఆర్)ను నీటి సంఘం అధ్యక్షులుగాను,గరగ అర్జనరావును ఉపాధ్యక్షులుగా సభ్యులు ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి అధికారికగంగా అధ్యక్ష, ఉపాధ్యక్షుల పేర్లు ప్రకటించి,విజేతలకు డిక్లరేషన్ పత్రాలు అందజేశారు.దీంతో శలపాక నీటి సంఘం ఎన్నికలు రసవత్తరంగా కొనసాగాయి.అధ్యక్షులుగా ఎవరనేది చివరివరకు ఉత్కంఠ నెలకొంది.ఈ సాగునీటి సంఘం ఎన్నికల్లో తాడి మాచారెడ్డి పేరు అనూహ్యంగా తెరపైకి రావడంతో అటు రైతుల్లోను, ఇటు పార్టీల్లోను ఒకింత సందిగ్ధత నెలకొంది.మండలంలో రామారెడ్డి పేరంటే తెలియనివారు ఎవరూ ఉండరు ,అదే ఆయనకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చింది.అందరితో కలుపుగోలుగా ఉంటూ ఒకవైపు రైతులతోను, మరో వైపు యూత్ ఫాలోయింగ్ ఉండటంతో అనుకోకుండా ఆయనకు అన్నీ కలిసివచ్చాయనేది మండలంలో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా వినిపించడం విశేషం.దీంతో శలపాక, దేగలగలపేట,తణుకువాడ,గొల్లపాలెం,మొగలిపాలెం,తదితర గ్రామాల్లో సందడి నెలకొంది.ఆయన అభిమానులు ,రాజకీయ నాయకులు, చుండ్రు వీర్రాజు చౌదరి,చుండ్రు రుద్రచౌదరి(బాబి),గుబ్బల ఏసురాజు, ఎంపీటీసీ దడాల రమేష్,శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, తణుకువాడ సర్పంచ్ నరాల సుబ్బరాజు,గోవిందరెడ్డి,రేఖపల్లి సత్యానందం,దేగల దొరబాబు,సలాది రఘురామయ్య,గండి కిషోర్, దడాల నాగార్జున, పుణ్యమంతుల రామకృష్ణ,నక్కా శ్రీను,అంగర కృష్ణ,అత్తిలి సత్తిబాబు తదితరులు అభినందనలు తెలియజేశారు.ఎన్నికల సిబ్బందిగా రూపా,కె.శ్రీనివాస్,వీఆర్వో ఎస్.వి గనికమ్మ,ఆర్.రాయుడు,తదితరులు వ్యవహరించారు.గొల్లపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా సలాది శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగా వనుం నారాయణరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీవో జె.రాంబాబు, తహశీల్దార్ ఎల్ .శివకుమార్,టీసీల సమక్షంలో మీడియాకు తెలియజేశారు. బంధనపూడి గ్రామానికి చెందిన సలాది శ్రీనివాసరావు గొల్లపాలెం నీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల జక్కన రాజేష్,సలాది సాయిబాబు తదితరలు ఆయనకు,ఎన్నికైన టీసీలకు శుభాకాంక్షలు తెలిపారు.1వ టీసీ శాఖ సూర్యచంద్రరావు,2వ టీసీ సలాది శ్రీనివాసరావు,3వ టీసీ తలాటం సూర్యనారాయణ, 4 టీసీ తలాటం శ్రీరాములు,5 టీసీ వడ్లపాటి అప్పారావు, 6వ టీసీ అంగర వీరవెంకట సత్యనారాయణ,7వ టీసీ మేడిశెట్టి వీరభద్ర వెంకటరావు,8వ టీసీ వనుం నారాయణ రావు,9వ టీసీ పెంకే విష్ణు, 10వ టీసీ దేగల నారాయణ మూర్తి, 11వ టీసీ నున్న వీరవెంకట సత్యనారాయణ,12వ టీసీ మెంబర్‌గా కోమల సురేష్ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి మీడియాకు వివరించారు.ఎన్నికల సిబ్బందిగా గొల్లపాలెం పంచాయతీ కార్యదర్శి కె.రవి,వీఆర్ఓ శ్రీను, వీఆర్ వో శ్రావణి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 14 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పన్నెండు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,44,940, అన్నదాన విరాళాల ద్వారా రూ. 63,175, కేశ ఖండన ద్వారా రూ. 6969, తులాభారం ద్వారా రూ. 550, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 27,075, మొత్తం రూ.2,42,700 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూలి రేట్లు పెంచాలి...

గత ఏడాది వరదలు, తుఫానులతో నష్టపోయాం అంటున్న రైతులు



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 14.**వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న రైతు కూలీలు మండలంలోని టేకులబోరు గ్రామంలోని పంట పొలాల వద్ద కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కూలీలు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు రేట్లు అమాంతం పెరిగిపోవడం మూలంగా, కూలికి వెళ్లి సంపాదించిన డబ్బులతో కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. రైతులు సహృద్భావంతో కూలి రేట్లు పెంచాలని కోరారు.కూలి రేట్లు పెంచని తరుణంలో వ్యవసాయ పనికి రామని భీష్మించారు.గత ఏడాది వరదలు,తుఫానులతో, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు నష్టాల ఊబిలో ఉన్న,కూలి రేట్లు పెంచాలంటూ ధర్నా చేయడం తగదని రైతులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

## వేడుకగా గోపాలుని నిత్యమాస కళ్యాణం..



**అనపర్తి,పెన్ పవర్,డిశంబర్ 14,** పొలమూరు లో వేంచేసియున్న రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాలస్వామి ఆలయంలో శనివారం నిత్యమాస కళ్యాణం వేడుకగా జరిగింది. వైఖానస ఆగమ విధానంలో ఆలయ బ్రహ్మ వాడపల్లి వేణు గోపాలాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. గ్రామానికి చెందిన కర్రి వెంకట రామారెడ్డి మౌనిక దంపతులు కళ్యాణ కర్తలుగా వ్యవహరించారు. ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మాంగల్యధారణ అనంతరం ముత్యాల తలంబ్రాలు తో కళ్యాణం ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు నల్లమిల్లి ,లక్ష్మి సౌజన్య తదితరులు గోవిందా నామాలు , ఆధ్యాత్మిక గీతాలు పారాయణ చేసారు. ఈ కార్యక్రమంలో కర్రి సత్యనారాయణరెడ్డి భాగ్యలక్ష్మి దంపతులు, కర్రి లక్ష్మీనారాయణరెడ్డి వరలక్ష్మి దంపతులు, సత్తి త్రినాధరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, తాడి సుబ్బారెడ్డి, కొవ్వూరి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాడ శివాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు

**గొల్లప్రోలు డిసెంబర్ 14 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మార్గశీర్ష పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తుసోదరులు. శ్రీ సూక్త, దుర్గాసూక్త విధానముతో పంచామృతాలతో అభిషేకాలు చేసి సౌభాగ్య స్త్రీలచే అమ్మవారికి లలితా సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు.అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు.ఆలయ



సేవాసభ్యులు పర్యవేక్షణ చేశారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాట్ల సమావేశం

సమైక్య భారతి మరియు పశ్చిమబెంగాల్ తెలుగు జాతీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో




**అమలాపురం టౌన్ , పెన్ పవర్ ,డిసెంబరు 14,**
పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడనీ సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త పి. కన్నయ్య అన్నారు. అమలాపురం స్థానిక విష్ణుశ్రీ గ్రాండ్ రెస్టారెంట్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీరాములు మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని కొనియాడారు.
సమైక్య భారతి ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కడుపేదరికంలో జన్మించి తల్లి రెక్కల కష్టంతో పెరిగిన ఆయన దండి సత్యాగ్రహ సమయంలో గాంధీజీ ప్రభావంతో స్వాతంత్ర్య సమరంలో పాల్గొని పలుమార్లు జైలుకెళ్లిన దేశ భక్తుడు అని అన్నారు.స్వాతంత్ర్య సమరంలో పాల్గొంటూనే ఖాదీ ప్రచారం, హిందూ-ముస్లిం ఐక్యత, రెల్లి కార్మికుల సమస్యలు మద్యపాన నిర్మూలన,
జైళ్ల సంస్కరణలు, విద్యార్థుల సమస్యల కోసం శ్రమించారనీ అంతకుమించి హరిజన్ టెంపుల్ ఆక్ట్, హరిజన్ సివిల్ డిసేబిలిటీ చట్టం, హరిజన సేవా దినోత్సవ చట్టం రావటానికి 4 సార్లు దీక్షలు చేసిన పోరాట శీలి శ్రీరాములు అని అన్నారు.నేడు తెలుగు రాష్ట్రంతో పాటు భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలకారకుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆదివారం సాయంత్రం
గం: 5:30ని,,అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో పొట్టి శ్రీరాములు 72 వర్ధంతి కార్యక్రమాలు సమైక్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి. కన్నయ్య, తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు సాలూరు వాసు రావు, గురజాడ అప్పారావు ముని మనవడు ఎం .విజయ్ గోపాల్, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు జి. గంగరాజు, హిందీ శాఖధిపతి నల్లా సత్య నారాయణ, గిడుగు రామ్మూర్తి ముని మనవడు గిడుగు నాగేశ్వరరావు వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబరు 14 :** పెద్దాపురం మండల పరిధిలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 15 నీటి సంఘాలకు సంబంధించి 110 మంది సభ్యులు ఏకగ్రీవమైనట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. తిరుపతి నీటి సంఘానికి 10, పులిమేరు 12, పెద్దాపురం 10, కట్టమూరు 7, కాండ్రకోట 11, అలాగే పుష్కర కాలువకు సంబంధించి రెండు నీటి సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘంలో ఆరుగురు సభ్యులు ఉన్నారు. అలాగే ఎనిమిది మైనర్ ఇరిగేషన్ ఉన్నాయి. మొత్తం అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవయ్యాయి. కట్టమూరు నీటి సంఘానికి సంబంధించి అధ్యక్షుడుగా మాదిరెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షుడుగా చేవ సీతారామరాజు, తిరుపతి నీటి సంఘానికి సంబంధించి మొయిళ్ళ పెదవెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడుగా చిక్కాల రామగంగాధరరావు, రాఘవమ్మ చెరువు నీటి సంఘానికి సంబంధించి సానిపిన శ్రీను, ఉపాధ్యక్షుడుగా సబ్బినీడి హరిబాబు, పుష్కర నీటి సంఘానికి అధ్యక్షుడుగా చుండ్రు రామకృష్ణ, తోట చెరువు నీటి సంఘం అధ్యక్షుడుగా కంటిపూడి వీరనేని, ఉపాధ్యక్షుడుగా నల్లల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# అనారోగ్య బాధితుడికి నిత్యవసర సరుకులు పంపిణీ



**అమలాపురం రూరల్, పెన్ పవర్,డిసెంబర్ 14:**అయినవిల్లి మండలం కె.జగన్నాథపురం గ్రామం లో పక్షవాతం బారిన పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మోర్త వెంకట్రావు కష్టాలు వివేకానంద సేవా సమితి సభ్యులు గనిశెట్టి వెంకటేశ్వరరావు ద్వారా తెలుసుకున్న సామాజిక సేవకులు సూరపురెడ్డి సురేష్ ఆద్వర్యంలో శనివారం పెళ్లి రోజు జరుపుకుంటున్న సన్నవిల్లి కి చెందిన పెనుమల్లె వీరేంద్ర ,రమ్య దంపతుల సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు శనివారం అయినవిల్లి మాజీ జడ్పీటీసీ అన్నపూర్ణ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్త వరలక్ష్మి సత్తిబాబు, మల్లాది మల్లిబాబు మాస్టర్, యనమదల వెంకటరమణ మరియు మిద్దె నూతన రవి రాజ్ పాల్గొన్నారు. దీనికి గాను వెంకట్రావు, వీరేంద్ర దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు.

# కొత్త కొండబాబును ఘనంగా సత్కరించిన గోకవరం ఆర్యవైశ్యులు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 14:** జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)ను గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బత్తుల సత్తిబాబు ఆధ్వర్యంలో గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు బత్తుల నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా కొండబాబుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఆర్యవైశ్య సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, గోకవరం ఆర్యవైశ్య సేవ సంఘం అధ్యక్షులు భక్తుల నానాజీ, బత్తుల వెంకన్న బాబు, ఆర్యవైశ్య సేవా సంఘం ట్రెజరర్ బత్తుల సూరిబాబు, ఆర్యవైశ్య సేవా సంఘం మాజీ అధ్యక్షులు ముమ్మిడివరపు నారాయణరావు, పసుమర్తి మరిడి రాజు, గోకవరం మాజీ ఉపసర్పంచ్ పసుమర్తి బుజ్జి, సోడిశెట్టి గోపి, గోకవరం హెచ్ఎంటీవీ రిపోర్టర్ బత్తుల టింకు, యక్కల బుజ్జి, వాకచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# సానిగూడెం గ్రామంలో సాగునీటి చెరువుల ఎన్నికలు

- పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా ఎలమర్తి శ్రీనుబాబు



**ఏలూరు డిసెంబర్ 14(పెన్ పవర్):** దెందులూరు మండలం సాని గూడెం గ్రామం లోని సాగునీటి చెరువులకు శనివారంఎన్నికలు నిర్వహించారు.గ్రామంలోని కంచర చెరువు, ఎర్ర చెరువు,పెద్ద చెరువుకు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలకు వ్యవసాయ శాఖ సూపర్ ఇంటెండెంట్ వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఏవో పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలలో పెద్ద చెరువు అధ్యక్షుడిగా యెలమర్తి శ్రీనివాసరావు (శ్రీనుబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెజ్ కృష్ణమోహన్, దేవగుంట చెరువు అధ్యక్షుడిగా కురం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా మంతెన రాజారావు, ఎర్ర చెరువు అధ్యక్షుడిగా శబరి మల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులను అభినందించారు.

# లోక్ అదాలత్ లో 175 కేసులు పరిష్కారం చైర్మన్ రహమ్మతుల్లా



**ముమ్మిడివరం పెన్ పవర్ డిసెంబర్ 14:**మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ రహమతుల్లా ఆధ్వర్యంలో ముమ్మిడివరం లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ లో 175 కేసులు పరిష్కరించినట్లు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ పేర్కొన్నారు. వీటిలో ఈ పి కేసులు 6, ఓఎస్ మనీ కేసులు 8,ఎం.సి కేసులు 3, డివిసి కేసులు 2, ఎన్ ఐ యాక్ట్ కేసులు 5, ఐపిసిసిలు 43, ఎక్సైజ్ కేసులు 83,బ్యాంకు పి.ఎల్.సి లు 24 కేసులు,బెంచ్ కోర్టు ఐపీసీ సీసీ 1. మొత్తం కేసులు 175 మొత్తం అమౌంట్ 56,17,000 రూపాయిలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి సత్యనారాయణ,కె ఆర్ కె రాజు,టి.నాగరాజ రావు,ఆర్ మునేశ్వరరావు, కెఎల్ వి ప్రసాద్ ,ఎం వెంకటేశ్వరావు, మూడే వెంకట్రావు, వలీబాబా,నరేష్, మరియు పోలీసు వారు కక్షిదారులు పాల్గొన్నారు

# పండు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 1994-95 బ్యాచ్ మిత్రబృందం



**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్,14:**రోడ్డు ప్రమాదంలో మరణించిన బట్టు నాగ మల్లేశ్వరరావు(పండు) కుటుంబానికి మానవత్వపు హృదయాలతో ఆర్థిక సహాయన్ని సమాకూర్చిన తోటి మిత్రులు అమలాపురం రూరల్ మండలం బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు రూ. 1,05,500 సమకూర్చారు. ఈ ఆర్థిక సహాయాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి వారి కుటుంబసభ్యులకు పత్రాలను అందచేసారు . స్నేహశీలి,పరోపకారి పండు అందరితో సఖ్యత కలిగిన మంచి మనిషి అని వారి కుటుంబానికి అండగా ఉంటామని పండుతో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు తెలియజేశారు.

# అనపర్తి మండలంలో ఐదు నీటి సంఘాలు ఏకగ్రీవం...





**అనపర్తి పెన్ పవర్ డిసెంబర్ 14.**ప్రభుత్వాన్ని నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికలలో అనపర్తి మండలంలో గల ఐదు నీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అనపర్తి మండలంలోని అనపర్తి పొలమూరు రామవరం కుతుకులూరు పులగుర్త నీటి సంఘాలు ఉన్నాయి. మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా స్ట్రాంగ్ గా ఉన్నట్లు భింఖం ప్రదర్శించేది. ఎన్నికలను అనంతరం వచ్చిన మొట్టమొదటి ఎన్నికైన నీటి సంఘాలకు కనీసం ఉనికిని కూడా చాటలేకపోయింది. గ్రామాలలో పట్టు పోయిందని అభిప్రాయమో, అధిష్టానం తీసుకున్న నిర్ణయము తెలియదు కానీ పార్టీ ప్రతిష్టతకు అభివృద్ధికి వ్యూహాలు వల్లె వేసేవారు కూడా ఈ ఎన్నికను కనీసం పట్టించుకుని పాల్గొన్న పాపాన పోలేదు. గత సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగాగెలిచిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన కేడర్ను సన్నద్ధం చేసుకుని ఎన్నికల వైపు అడుగులు వేశారు. తన సొంత మండలంలోని ఐదు నీటి సంఘాలను చేతబట్టాలని తన వ్యూహాలను అమలు చేశారు. ప్రత్యక్ష ఎన్నికైన స్థానాలను కైవసం చేసుకునే దిశగా గ్రామాలలో దీటైన కుటుంబాల నుంచి సంఘ సభ్యులను ఎంపిక చేసుకున్నారు. గత వారం రోజులుగా ఎన్నికల నోటిఫికేషన్ గురించి ప్రభుత్వం కసరత్తులు చేసి విధి విధానాలను ప్రచారం చేస్తున్నా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు గాని సానుభూతిపరులు గాని ఒక్కరు కూడా అధికారుల నుంచి ఎన్ఓసి లను తీసుకునే ప్రయత్నం చేయలేదు. అయితే అనుకోకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ నుంచి ఎన్నికలను బహిష్కరిస్తున్నామంటూ బహిరంగ ప్రకటన చేయడంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు మిన్న కుండిపోయారు. అనపర్తి మండలంలోని ఎక్కడ వైయస్సార్ పార్టీ ప్రతిస్పందన లేకపోవడంతో అధికార పార్టీ సభ్యులు వేసిన నామినేషన్లన్నీ ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఆయా నీటి సంఘాల ఎన్నికల అధికారులు అధికార పార్టీ సానుభూతిపరులుగా రంగంలోకి దిగిన అభ్యర్థులందరినీ నీటి సంఘ సభ్యులుగా అధికారికంగా ప్రకటించారు. వెనువెంటనే సంఘ సభ్యులను సమావేశపరిచి అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలను కూడా పూర్తి చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి నీటి సంఘానికి అధ్యక్షుడిగా తమలపూడి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా జి గంగాధర్ రావు, పొలమూరు నీటి సంఘం అధ్యక్షునిగా చిర్ల ఆది రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పి ధన సూర్యలక్ష్మి, రామవరం నీటి సంఘ అధ్యక్షునిగా కర్రి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, కుతుకులూరు నీటి సంఘం అధ్యక్షునిగా పడాల వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షునిగా మల్లిడి సత్తిరెడ్డి, పులుగుర్త నీటి సంఘం అధ్యక్షునిగా గొడితి వెంకటకృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా గారపాటి సురేంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఏకగ్రీవంగా నీటి సంఘం అధ్యక్ష పదవులను చేపట్టిన అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులను అన్నపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. నమ్మి పదవులను అప్పజెప్పిన రామకృష్ణారెడ్డికి ఐదు సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులతోపాటు కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవంగా గెలిచిన నీటి సంఘం అధ్యక్షులు అభిమానులు సంబరాలు నిర్వహించుకున్నారు.

# నీటి సంఘం సభ్యులందరూ ఏకగ్రీవం ఎలక్షన్ ఆఫీసర్ తాడి శ్రీ వెంకటాచార్యులు





**ముమ్మిడివరం పెన్ పవర్ డిసెంబర్ 14:**ముమ్మిడివరం మండలం అనాతవరం హైస్కూల్లో జరిగిన అనాతవరం,చెయ్యేరు గున్నేపల్లి,సోమిదేవరపాలెం బ్రాంచ్ కెనాల్ నీటి సంఘం ఎన్నికల్లో సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎలక్షన్ ఆఫీసర్ తాడి శ్రీ వెంకటాచార్యులు తెలిపారు. ఎన్నికైన సభ్యులలో అద్యక్షుడు గా శీలం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గా నగుబత్తుల పద్మనాభం(పణి)లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు సభ్యులుగా రేవు రంగారావు, కోట మాణిక్యాలరావు,కైరం నాగేశ్వరరావు,గోకరకొండ శ్రీనివాసరావు,చప్పిడి వరప్రసాద్,చిలువూరి సత్యనారాయణరాజు, బీమవరపు పుష్పరత్న అనసూయ,యేడిద జోగయ్య,యల్లమిల్లి మురలీబాయి,లంకే బాలయోగి, సభ్యులుగా ఎన్నికైనారు.ఈ ఎన్నికలను డిప్యూటీ తహసీల్దార్ బి.గోపాలకృష్ణ, పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి సి.హెచ్. లక్ష్మీ కళ్యాణి, పంచాయతీ సెక్రటరీ యన్.యన్ రాజశ్రీ మరియు ఎలక్షన్ సిబ్బంది నిర్వహించారు.మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గొలకోటి దొరబాబు మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులందరూ రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అనాతవరం సర్పంచ్ మిమ్మతి చిరంజీవి,జడ్పిటీసీ కుడుపూడి శివ శంకరరావు,పేరిచెర్ల సురేష్ రాజు,అనాతవరం తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కురసాల శివ,చెయ్యేరు గున్నేపల్లి తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు యాళ్ల ఉదయ్,పెయ్యిల వెంకటరమణ,గోలకోటి తాతాజీ,సకిలే వెంకటేశ్వరరావు,గొలకోటి కాశి, చెల్లి శ్రీను, గంధం శ్రీను,కుంచే శ్రీను, బడుగు సాయి,మెండి రాజశేఖర్,బొక్కా త్రిమూర్తులు,ఇళ్ల శ్రీనివాసరావు,మునుకోటి యేసు,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కారం

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 14 :** పెద్దాపురం పట్టణంలో స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ లోక్అదాలత్ ను పెద్దాపురం ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ జి. చంద్రమౌళీశ్వరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులలో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని త్వరితగతిన పరిష్కరించి న్యాయం అందించడానికి సమాజంలో శాంతి భద్రతలను పెంపొందించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇరు పక్షాలు శాంతియుత వాతావరణంలో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్ లో 119 క్రిమినల్ కేసులు, 24 సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు 12, ప్రీ లిటిగేషన్ బిఎస్ఎన్ఎల్ కేసులు 4 , 2 మోటారు వాహన ప్రమాద కేసులు, 2 మనోవర్తి కేసులు, సారాయి కేసులు 110 పరిష్కరించి రూ. 94,44, 359 నష్టపరిహారం మంజూరుకు అవార్డు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె. దీప దైవకృప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. హర్షవర్ధన్, అడ్వకేట్ మెంబెర్స్ అత్తిలి ప్రభూజీ, మడికి రాంబాబు, కె.ఎం.ఎల్. గణేష్, ఏడవ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గన్నంరాజు వినయ్ తేజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేదుల సుబ్రహ్మణ్యం, జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, పలువురు న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆరు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 14:** మండలంలోని ఆరు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఇంచార్జ్ తహసిల్దారు సిల్లీ వా జోజి తెలిపారు .శనివారం నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. ఒక్కో సంఘానికి ఆరుగురు సభ్యులు ఉండగా అందులో ఒకరిని అధ్యక్షులుగా మరొకరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. జీలుగుమిల్లి ఊర చెరువు ప్రెసిడెంట్గా చి రి సుగుణ ,పెరికల వాగు చెరువు ప్రెసిడెంట్గా మడకం రాముడు, బంగారు పాపమ్మ చెరువు ప్రెసిడెంట్ గా కుంజా వెంకటేష్, అశ్వరావుపేట వాగు చెరువు ప్రెసిడెంట్గా కొర్లపాటి రామకృష్ణారావు, రత్నాల కుంట చెరువు ప్రెసిడెంట్గా కుంజా గోవిందరావు, ఆనకట్ట అప్రోచ్ అశ్వరావుపేట వాగు అధ్యక్షుడిగా అలవాల శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. చెరువుల ఆయకట్ట అభివృద్ధికి నీటి సంఘాలు పనిచేస్తాయని ఆయన తెలిపారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు






తహసిల్దార్ శ్రీనివాస రావు

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్14:** మండలం లో జరిగిన 6 సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. రాములు దేవపురం వెంకటపతి రాజు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ కు మాత్రం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా గొట్టుముక్కల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కె పాదాలు దొర, ఎన్నిక కాగా మిగిలిన 5 సాగు నీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులనుఎన్నుకోవటం జరిగిందన్నారు. సూరంపాలెం రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నార్గిన రామ సంజీవరావు, ఉపాధ్యక్షుడిగా సారపు నారాయణరావు, భయ్యనపల్లి కోనేటివారి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సింగోజి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా నార్గిన వెంకటరమణ, పిడతమామిడి దొనరాయి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గడ్డం రమణ, ఉపాధ్యక్షుడిగా పితాని రాజు, వేములోవ రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చలుమర్తి రాజారెడ్డి, మిర్తివాడ సంజీవరెడ్డి, మొల్లేరు కోనేటి వారి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గుత్తా శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా నున్నగొప్పుల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

నీటి సంఘాల ఎన్నికలను ను ఎప్పటికప్పుడు తహసీల్దార్ శ్రీనివాసరావు గారు తనిఖీచేశారు. ఎన్నికలను తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ జి. రాంబాబు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, లక్ష్మణరావు పరిశీలించారు.

ఎస్సై డిభూషణం ఆధ్వర్యంలో గంగవరం పోలీస్ సిబ్బంది ఎన్నికల ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

# సామాన్య ప్రజల పక్షానే కూటమి ప్రభుత్వం...

● నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 14:**సామాన్య ప్రజల కార్మికుల సంరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.
బలభద్రపురం బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ యాజమాన్యానికి – కార్మికుల మధ్య నెలకొన్న సమస్యపై చర్చల అనంతరం ఆయన మాట్లాడుతూ బలభద్రపురంలో నెలకొల్పిన బ్లూ క్రాఫ్ట్ ఇండస్ట్రీస్ పేరుతో నడుస్తున్న ఈ పరిశ్రమ గతంలో దేవీ కార్న్ గా, ఆతర్వాత గాయత్రీగా, ఇప్పుడు బ్లూక్రాఫ్ట్ పేరుతో నడుస్తున్న ఈ సంస్థకు మూడు యాజమాన్యాలు మారాయి. ఈ పరిశ్రమపై ఆధారపడి 119 మంది పర్మినెంట్ వర్కర్స్ గత 25 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తూ వివిధ ప్రణాళికలతో కుటుంబాలను పోషించుకుంటున్నారు.
గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్యాక్టరీని మూసేసి మిషనరీని బయటకు తరలించాలని ప్రస్తుత యాజమాన్యం సంకల్పించడం దానిని కార్మికులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆనాడు కార్మికులకు అండగా కమ్యూనిస్ట్ నాయకులు నిలవడం జరిగింది. నాటి ప్రభుత్వ పెద్దలెవరూ వర్కర్స్ కి సహాయసహకారాలు అందించకపోగా యాజమాన్యానికి అండగా నిలిచారన్నారు. ఎన్నికలకు ముందు మేము స్పందన కార్యక్రమం కోసం కలెక్టరేట్ కి వెళ్ళడం అదే సమయంలో అక్కడ ఈ కార్మికులు అంతా ఉండటం 2014-19 సమయంలో వారికి వచ్చిన మరో సమస్యను మేం పరిష్కరించిన పరిచయం ఉండటంతో వారంతా వచ్చి మమ్మల్ని కలసి సదరు సమస్య గురించి మాకు తెలియజేయడం జరిగిందన్నారు. నాటి నుండి ఈ విషయం మేం జోక్యం చేసుకుని స్పందన కార్యక్రమాలలో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం ఎన్నికల తర్వాత కాకినాడ అసిస్టెంట్ లేబర్ కమీషనర్ దగ్గర జరిగిన హియరింగ్ కి గానీ డిప్యూటీ కమీషనర్ దగ్గర హియరింగ్ గానీ అటెండ్ అవడం జరిగింది. జిల్లా కలెక్టరుగారు దృష్టికి తీసుకువెళ్ళి కార్మికశాఖ అధికారులచే పునర్విచారణ చేయమని ఆదేశించేలా కోరడం జరిగిందన్నారు.
ఈలోపుగా యాజమాన్యం కూడా ఇరువురికీ నష్టం లేకుండా పరిష్కరించమని కోరడంతో ఈరోజు అందరి సమక్షంలో కమ్యూనిస్టు నాయకుల సమక్షంలో చర్చలు జరిపి రెండు మూడు ప్రతిపాదనలు ఆలోచించడం చేశామన్నారు. ఇక్కడ ఉన్న మిషనరీని తరలించి కార్మికులకు పెద్దమొత్తంగా కాంపెన్సేషన్ ఇప్పించడం ఒక ప్రతిపాదన వేరే యాజమాన్యానికి సేల్ చేసి ప్యాక్టరీని తిరిగి ఇదే వర్కర్స్ తో కంటిన్యూ చేయడం మరొక ప్రతిపాదన చేసామన్నారు. కార్మికుల అభిప్రాయం మేరకు ఇదే తరహా ప్లాంట్ లను రన్ చేస్తున్న వేరే యాజమాన్యాలతో మాట్లాడి వారు టేకోవర్ చేసేలా కృషి చేసి కార్మికులను సంరక్షించేలా పెద్దలందరూ నిర్ణయించడం జరిగింది. అందువలన ప్రస్తుతం చర్చలు వాయిదా వేసి టేకోవర్ చేసే ఇంట్రస్ట్ ఉన్న యాజమాన్యాలను గుర్తించి ఆ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రయత్నించమని చెప్పమన్నారు.

## రామవరం ముత్యాలమ్మ చెరువు నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 14:** జగ్గంపేట మండలం రామవరం ముత్యాలమ్మ చెరువు నీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అడబాల నందీశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పైడి మునీశ్వరరావు, నలుగురు టీసీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో రామవరం ముత్యాలమ్మ చెరువు నీటి సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. వీరి ఆధ్వర్యంలో రైతులకు సక్రమంగా నీరందించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. ముత్యాలమ్మ చెరువు ఆయకట్టు రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం(చిన్న), ఎంపీటీసీ దొడ్డా శ్రీను, జనసేన మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, మణికంఠ వెంకటేశులు, అడబాల సూరిబాబు, మండపాక సుబ్రహ్మణ్యం, మేడపోతుల నాగేశ్వరరావు, చేతులూరి చెన్నారావు, నీలం నాగులు, ఒంటిపిల్లి పెద్దకాపు, అడబాల పకీరు, అడపా చక్రరావు, బోలి నాగేశ్వరరావు, మరికుర్తి గంగాధర్, చనిబోయిన నూకరాజు, గుర్రం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా కరుటూరి నరసింహారావు




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:**ఆత్రేయపురం రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా కరుటూరు నరసింహారావు ఎన్నికయ్యారు.
అంకంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం జరిగిన రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు, ఎన్నికల అధికారి భార్గవ మహేష్ వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో జరిగింది.ఎన్నికలలో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తధానంతరం జరిగిన డబ్ల్యూ యు ఏ అధ్యక్షునిగా కరటూరి నరసింహారావు ఉపాధ్యక్షులుగా బందెల శ్రీనివాస్ సభ్యులు ముదునూరి వి.సత్యనారాయణ,చిత్తూరి శ్రీనివాస్,కరుటూరి నరసింహారావు, కరుటూరి శ్రీరామ సుబ్రహ్మణ్యం,కరుటూరి అర్జున రాగ్, ఆళ్ల హనుమంత రావు,నల్ల నానాజీ ప్రసాద్ వంత్రపతి సూర్య నారాయణ,బందెల శ్రీనివాస్,వానపల్లి శేషగిరిరావు
, మల్లవరపు సత్య నారాయణ ,ఇంటాగుల సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 14** :మండలంలో ఉన్న ధూమకొండ,పిండ గడ్డ ఆయకట్టు నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని మండల తెలుగుదేశం అధ్యక్షుడు పల్లాల వెంకటరమణ రెడ్డి తెలిపారు.
ధూమకొండ ఆయకట్టు నీటి అధ్యక్షునిగా పల్లాల రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గుడ్ల శివ భాస్కర ప్రసాద్ ఏకగ్రీవంగాఎన్నిక అయ్యారన్నారు. అదే విధంగా ఊలెంపాడు లో ఉన్న పిండగడ్డ ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షునిగా బొరగ అబ్బాయిదొర , ఉపాధ్యక్షులుగా చెదల విశ్వనాథరెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు అని తెలిపారు. ఎన్నికల అధికారిగా కే.తాతబ్బాయి దొర వ్యవహరించారని తెలిపారు. ఎన్నికల కార్యక్రమంలో తహసిల్దార్ పి. వేణుగోపాల్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు పల్లాల అబ్బాయి రెడ్డి పల్లాల మాధవరెడ్డి, పలువురు ఓటర్లు పాల్గొన్నారని తెలిపారు.

## హైందవ శంఖారావం బహిరంగ సభకు ఆహ్వానం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 14:**విజయవాడ లో జనవరి 5వ తేదీన జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు నీ ఆహ్వానించినట్లు రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి తెలిపారు. శనివారం బర్రింకలపాడు గ్రామంలో ఎమ్మెల్యే నీ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు వారు తెలిపారు. భరతమాత చిత్రపటాన్ని ఎమ్మెల్యేకి బహుకరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ ,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, బిజెపి ఏలూరు జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, గిరిజన మోర్చ అధ్యక్షురాలు వంక కాంచనమాల, పోలవరం బిజెపి కన్వీనర్ కే రామకృష్ణ, జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.


## ఏలేరు కాలువ నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, డిసెంబరు 14:** ఏలేరు కాలువ నీటి సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, కృష్ణవరం గ్రామ నాయ కుడు బొదిరెడ్ల సుబ్బారావు చొరవతో ఏలేరు కాలువ నీటి సంఘం ఉపాధ్యక్షుడిగా కృష్ణవరం గ్రామా నికి చెందిన కానాసి రామచంద్రరావు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఏలేరు కాలువ నీటిసంఘం టీసీగా రామిశెట్టి వీరబాబు, పుష్కర కాలువ టీసీగా కూనిశెట్టి సూరిబాబు, స్కీమ్ కాలువ టీసీగా కాయల లోవరాజు ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని కూటమి నాయకులు, లయన్ సుబ్బు యూత్ సభ్యులు అభినందించారు.

## వానపల్లి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్ 14:**వానపల్లి గ్రామంలో వేంచేసియున్న పదకొండు శనివారాల వెంకన్నస్వామి గా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి అనుగ్రహ సిద్ధి కొరకు, సకల కార్యసిద్ధి కొరకు 11 శనివారాల వ్రతమును ఆచరించుటకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుధీర ప్రాంతాల నుండి భక్తులు కాలినడకన తరలివచ్చి 11శనివారాల కళ్యాణ వెంకన్న స్వామికి 11 సార్లు ప్రదక్షణ చేసి వ్రతమును ఆచరించి వెంకన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అర్చక స్వాములు వేకువ జామునే స్వామివారిని పట్టు వస్త్రాలతో ,సుగంధ పరిమళాలు వెదజల్లే పుష్పాలతో స్వామివారిని విశేషంగా అలంకరణ చేసి, మేలుకొలుపు సేవ ,అర్చన,దివ్యహారతి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు,స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలను అందించారు.

## నీటి సంఘం అధ్యక్షునిగా హ్యాట్రిక్ సాధించిన వీరబాబు



**కొత్తపేట,పెన్ పవర్, డిసెంబర్ 14:**కొత్తపేట నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా బండారు వీర రాఘవులు ( వీరబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారి మాధవరపు వెంకట రామారావు పర్యవేక్షణలో జరిగిన నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు ఎన్నికలలో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం జరిగిన అధ్యక్ష ,ఉపాధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షునిగా బండారు వీరబాబు. ఉపాధ్యక్షులుగా చోడే రామకృష్ణ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నీటి సంఘం అధ్యక్షునిగా బండారు వీరబాబు వరుసగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్ని కావడంతో హ్యాట్రిక్ సాధించారు.సభ్యులుగా ముద్రగడ పణిరాజు, ఆదిన సూర్యనారాయణమూర్తి, ఎలిశెట్టి వీర్రాజు, చోడే రామకృష్ణ, దేగల వెంకట గోపాలకృష్ణ, బండి చంద్రరావు, ఎర్రంశెట్టి వెంకన్నబాబు, సాధనాల ఈశ్వరరావు, కొమ్ముల నాగమణి, పల్లి పల్లపురాజు, బండారు వీర రాఘవులు, ఆనాల ధర్మయ్య లు సభ్యులుగా ఎంపికయ్యారు.వీరిని కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్ ముత్యాల బాబ్జి బూసి జయలక్ష్మి, భాస్కరరావు, పల్లి ఏసు, యల్లమెల్లి జగన్మోహన్, గుబ్బల మూర్తి, విళ్ల మారుతి, కంఠం శెట్టి చంటి,పల్లికొండ సుధీర్, చిత్రపు ఆనంద్, పప్పుల బుజ్జి కడియం భాస్కరరావు, కముజు గంగాధరం,తమ్మన సాయి ప్రసాద్, కముజు శ్రీను, నిమ్మకాయల చిన్న, దంగేటి చంటి, పల్లి మోహన్ ,వరగన రాంబాబు,మండేపూడి వెంకటేశ్వరరావు, సీతారామరాజు తదితరులు నూతనంగా ఎన్నికైన నీటి వినియోగదారుల అధ్యక్ష ఉపాధ్యక్షులను,సభ్యులను అభినందించారు.

## మోహన్ శంకర్ శిరీష నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే బండారు




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:**ర్యాలి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల రాంబాబు తనయుడు కందుల మోహన్ శంకర్ నిత్య తాంబూలం వేడుక ఘనంగా నిర్వహించారు.తన కుమారుడు నిత్య తాంబూలం వేడుకలు వియ్యంకుల వారి ఇంటి వద్ద హిందూ సాంప్రదాయాల నడుమ నిశ్చితార్థం వేడుకుగా జరిగింది.ఈ వేడుకకు కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన మాట్లాడుతూ కందుల రాంబాబు
నందమూరి తారక రామారావు వీరాభిమానిగా, తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి సీనియర్ కార్యకర్తగా,మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యలయంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించించుకున్నారని ఆయన అన్నారు.అనంతరం ర్యాలి గ్రామం లో జరిగే అభివృద్ధి పనులు పరిశీలించి కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధం అవుతున్న వైసీపీ



**గుంటూరు, డిసెంబర్ 14, పెన్ పవర్:** ఏపీలో పోయిన చోట వెతుక్కోవడంతో పాటు రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుంటోంది. ఏపీలో ప్రభుత్వాలు ఏవైనా పరిణామాలు ఎలా ఉన్నా విజయం మాత్రం తమదే అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది వైసీపీ. అసలు ప్రభుత్వ ఏర్పాటుపై వైసీపీ లెక్క ఏంటి..? ఎన్నికపై జగన్ వ్యూహాలు ఏంటి? ప్రభుత్వం తమదే అంటున్న వైసీపీ నేతల వ్యాఖ్యల వెనక ఉన్న ఆంతర్యం ఏంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీకి పునర్వైభవం తీసుకువచ్చే దిశగా ఆ పార్టీ నేతలు అడుగులు వేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ పర్యటించి, ఏపీలో పట్టు నిలుపుకునేందుకు పార్టీ నేతలను కార్యకర్తలను ఆ పార్టీ అధినాయకత్వం ఇప్పటినుంచే సిద్ధం చేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి ఫలితాల తర్వాత ఆయా లోటుపాట్లను సరిదిద్ది, నూతన ఉత్సాహంతో ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేస్తోంది వైసిపి.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కార్యకర్తల్లో నేతలు అంతా చెల్లా చదురవడంతో వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు నేరుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ బాధ్యతలను భుజానికి వేసుకున్నారు. అందులో భాగంగానే ఎన్నికల ఫలితాలు వెలువడిన మూడు నెలల్లోనే కొత్త జిల్లా కమిటీలు,కొత్త అధ్యక్షులు,నూతన నియోజకవర్గ సమన్వయ కర్తలు, నూతన అనుబంధ సంఘాల విభాగాల నేతలను నియమించి పార్టీలో కొత్త జోష్ తీసుకొస్తున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మానిటర్ చేసేందుకు ఎప్పటికప్పుడు కొత్త టీములను సైతం సిద్ధం చేసుకుంటున్నారు వైఎస్ జగన్. ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే అన్ని లెక్కలను సిద్ధం చేసుకున్న వైసీపీ, అధినాయకత్వం ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, ఇప్పటి నుంచే తమ కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.ఎన్నికల ఫలితాలతో వైసీపీ పూర్తిగా డీలాపడటంతో ఇప్పటి నుంచే ఎన్నికల కోసం వైసీపీ లెక్కలు చేస్తోంది. 2019 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేయాలన్న సంకల్పంతో ప్రస్తుతం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకుంటుంది. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన నేపథ్యంలో జమిలి ఎన్నికలు వస్తాయన్న యోచనలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఆయా ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ విజయం సాధిస్తుందన్న ఆశాభావం చేస్తుంది.అందులో భాగంగానే గత ఎన్నికల్లో జరిగిన తప్పులు పునరావృత్తం కాకుండా కేడర్‌కు, లీడర్లకు మధ్య గ్యాప్ లేకుండా ఎన్నికల కోసం సమాయత్తం చేస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే జిల్లాల పర్యటనకు రంగం సిద్ధం చేసుకుంటున్న వేళ జమిలి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్తకు ప్రతి నేతకు భరోసా ఇచ్చే దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే అధినాయకత్వం సైతం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ సమస్యలపై ఆందోళన చేపట్టడంతో పాటుగా పార్టీకి దూరంగా ఉన్న ప్రతి కార్యకర్తను దగ్గర అయ్యేలా చూడాలంటూ ఆయా జిల్లా నాయకత్వాలకు రాష్ట్ర అధినాయకత్వం స్పష్టమైన ఆదేశాలను పంపింది.ఇప్పటికే వైఎస్ జగన్ కార్యకర్తలపై దాడులు ప్రతి దాడులు జరిగిన చోట పరామర్శల పేరుతో పర్యటనలు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల పరిధిలో పార్టీ పరిస్థితి నాయకత్వం మార్పు కొత్త అధ్యక్షులు నియామకం రీజనల్ కోఆర్డినేటర్ల బాధ్యతలు అప్పగించడం లాంటి అంశాలను ప్రత్యేకంగా తీసుకొని ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయం వేదికగా వరుస సమావేశంలో నిర్వహించడంతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు పార్టీ తరపున ఎన్నికైన ప్రతి ఒక్కరికి పార్టీ తరపున భరోసా ఇస్తూనే జమిలి ఎన్నికలకు సిద్ధం కావాలంటూ జగన్మోహన్ రెడ్డి నేరుగా పిలుపునిస్తున్నారు.జమిలి ఎన్నికలను పెంచాలని కేంద్రం అడుగులు వేస్తున్న వేళ ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం అందుకు తగ్గట్టుగానే తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటుంది. జమిలి ఎన్నికలకు తాము మొదటి నుంచి ఆమోదం తెలిపామన్న విషయాన్ని స్పష్టం చేస్తూనే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము విజయం సాధిస్తామంటూ కార్యకర్తలకు నేతలకు భరోసా ఇస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జరిగిన పరిణామాలు దృష్ట్యా తమకంటూ ఉన్న ఓటు బ్యాంకు ఎక్కడకు దూరం కాలేదని అధిష్టానం భావిస్తోంది. పార్టీ తరపున జరిగిన లోటు పాట్ల చెక్ పెట్టామని, ఏపీలో ప్రజలు మళ్లీ తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని వైసీపీ నేతలు అంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పరమైన అంశాల విషయంలో ప్రజల్లో ఎక్కడ ఇబ్బందులు లేవని, జమిలి ఎన్నికలను వైసిపి స్వాగతిస్తుందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము విజయం సాధిస్తామంటూ వైసీపీ అధినాయకత్వం స్పష్టంగా చెబుతోంది.అందులో భాగంగానే ఎప్పటి నుంచే పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకుంటూనే మరోసారి అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా జమిలి ఎన్నికలకు సిద్ధమవుతామని వైసీపీ ప్రకటిస్తోంది. ఇదే అంశాన్ని వైఎస్ జగన్ మీడియా సమావేశం వేదిక స్పష్టం చేశారు. జెమిలి ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము సిద్దంగా ఉన్నామని ఆ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు.ఇదిలా ఉంటే జమిలి ఎన్నికలపై వైసీపీ వేస్తున్న లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నమైన ప్రకటన చేస్తోంది. జెమిలి ఎన్నికలు ఎప్పట్లో లేవని కేవలం పార్టీ కార్యకర్తలను నేతలను నాయకత్వాన్ని దగ్గర చేసుకునే ప్రయత్నంలో భాగంగాని జెమిలి ఎన్నికలంటూ కొత్త అంశాన్ని వైసీపీ తెరపైకి తీసుకువచ్చిందంటున్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తోందని రాష్ట్రమంత్రులు ధ్వజమెత్తారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం సాధిస్తామన్న ప్రకటనను పదేపదే చెప్పి పార్టీకి దూరమైన కార్యకర్తలను నేతలను దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారని, వరసగా పార్టీని వీడుతున్న నేతల విషయంలో ఏం చేయాలో అర్థం కాని వైసీపీ అధినాయకత్వం జెమినీ పేరుతో రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారు అంటూ మంత్రులు మండిపడుతున్నారు. ఎన్నికలు ఏమైనా ఎప్పుడు వచ్చినా కూడా మళ్లీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తుందంటూ స్పష్టం చేస్తున్నారు. మొత్తానికి ఏపీలో ఎన్నికల సంగతి అటూ ఉంచితే, అధికార, విపక్షాలు ఎవరికి వారు కొత్త లెక్కలను సిద్ధం చేసుకుంటారు.

# కూటమి వైపు వైసీపీ చూపులు




**విజయవాడ, డిసెంబర్ 14, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఏదో ఓ కూటమిలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇండియా కూటమి నేతృత్వం నుంచి కాంగ్రెస్ పార్టీ వైదొలిగి మమతా బెనర్జీ నాయకత్వంలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాను సిద్దమేనని మమతా బెనర్జీ ప్రకటించిన తర్వాత అనూహ్యంగా పలు పార్టీలు మద్దతు పలికాయి. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు దీదీ నాయకత్వానికి ఓకే అంటే సరే అనుకోవచ్చు కానీ జగన్ నేతృత్వంలోని వైసీపీ కూడా మద్దతు పలికడం రాబోతున్న మార్పులకు సూచనగా మారింది. ప్రస్తుతం ఇండియా కూటమి చీలిక దిశగా ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ తో కలసి పని చేసేందుకు సిద్ధంగా లేదు. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఆప్ ను పట్టించుకోలేదు. ఇప్పుడు ఆప్ .. కాంగ్రెస్ ను పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ను కాదని ప్రాంతీయ పార్టీల నేతలే కూటమికి నేతృత్వం వహించాలని కోరుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, అఖిలేష్ యాదవ్ వంటి వారు ఈ డిమాండ్ ను సమర్థిస్తున్నారు. ఇతర పార్టీలు కూడా ఓకే అంటే.. నాయకత్వం మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై కూటమిని నిర్మించే బాధ్యత ప్రాంతీయ పార్టీలకు ఇచ్చే అవకాశాలనుపరిశీలించే చాన్స్ ఉందని అనుకుంటున్నారు. విజయసాయిరెడ్డి ఇండియా కూటమికి దీదీ నాయకత్వం వహిస్తే బాగుంటుందని ప్రకటించేశారు. మామూలుగా అయితే ఆ కూటమికి ఎవరు నేతృత్వం వహిస్తే మాకేంటి అంటారు కానీ ఆయన తీరు మాత్రం వేరుగా ఉంది. ప్రస్తుతం వైసీపీ అత్యంత బలహీనంగా ఉంది. అసెంబ్లీకి వెళ్లడం లేదు. ఈ పరిస్థితులు చూస్తే రానున్న రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. వీటిని ఎదుర్కోవాలంటే తమకు ఓ కూటమి మద్దతు ఉండాలని అనుకుంటున్నారు. కాంగ్రెస్ ఉన్న కూటమిలో చేరడానికి ఇంత కాలం సంశయిస్తూ వస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు కాంగ్రెస్ మినహా మిగతా ఇండియా కూటమి పార్టీలన్నీ హాజరయ్యాయి. ఇప్పుడు ఆ వ్యూహం వెనుక ఉన్న రాజకీయం వెలుగులోకి వస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. మమతా బెనర్జీ నేతృత్వంలో త్వరలో ఇండియా కూటమి పునర్ వ్యవస్థీకరణ జరగనుంది. కాంగ్రెస్ పార్టీ ఉంటుందో ఉండదో కానీ.. వైసీపీ చేరడం మాత్రం పక్కా అని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మమతా బెనర్జీ కూడా నేరుగా జగన్ తో సంప్రదింపులు జరుపుతున్నారని అంటున్నారు. ఇంత కాలం బీజేపీతో లొల్లి పెట్టుకోవడానికి ఏ మాత్రం ఇష్టపడని జగన్ ఇప్పుడు ఆ పార్టీని నమ్మడానికి సిద్దంగా లేరు. అందుకే ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారన్న అభిప్రాయం ఢిల్లీలో గట్టిగా వినిపిస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఇంకా ఏడాది పూర్తి కాలేదు. రానున్న ఐదేళ్లు పార్టీ నుంచి మరిన్ని ఒత్తిళ్లు ఉంటాయని భావిస్తున్నారట. పార్టీలో ఉండి కష్టాలు కోరి తెచ్చుకునే కంటే, రాజీనామా చేస్తే బెటరని అనుకుంటున్నారు. ఇటు పార్టీకి.. అటు ప్రభుత్వానికి దూరంగా ఉంటే ఎలాంటి సమస్యలు ఉండదన్నది ఆయా నేతల ఆలోచన.మరికొందరికి సొంత నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. అధిష్టానం వద్ద ఎంత మొరపెట్టుకున్నా, ఫలితం లేకపోయింది. ఫలితంగా ఫ్యాన్‌కి దూరంగా ఉండేందుకు సిద్ధపడుతున్నారు. ఇంకొందరు నేతలు ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.ప్రస్తుతం కూటమి సర్కార్‌కు కేంద్రం నుంచి అన్నివిధాలుగా సహాయ సహకారాలున్నాయి. కూటమిలో చీలిక వచ్చే ప్రసక్తి లేదని భావిస్తున్నారు. ఒకవేళ వైసీపీ పుంచుకున్నా, మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని, కాకపోతే బలమైన ప్రతిపక్షంగా తయారు కావచ్చనే అంచనాలు లేకపోలేదు. ఆ లెక్కన దాదాపు పదేళ్లు ప్రతిపక్షానికి పరిమితం కావాల్సి ఉంటుందన్నమాట.ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే టీడీపీ, లేదంటే జనసేన, ఇంకా లేదంటే బీజేపీ వైపు వెళ్తే సేఫ్‌గా ఉండవచ్చని భావిస్తున్నారట. ఇప్పటికిప్పుడు కాకపోయినా ఫ్యూచర్‌లో బెటర్ లైఫ్ ఉంటుందనేది నేతల భావన. రాబోయే ఐదేళ్లలో వైసీపీలో ఉండేదెవరు? వెళ్లిపోయేదెవరు? ఎందుకు ఆయా నేతలను ఆపే ప్రయత్నం చేయలేకపోతోంది? మొత్తానికి రాబోయే ఐదేళ్లు మాత్రం వైసీపీ గడ్డుకాలమేనని చెప్పక తప్పదు.

# జగన్ బెయిల్ రద్దవుతుందా...

**కడప, డిసెంబర్ 14, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ కొత్త సమస్య ఏర్పడిందా? ఆయన బెయిల్ రద్దు పిటిషన్‌పై జనవరి 10న తేల్చనుంది సుప్రీంకోర్టు. దీంతో ఆయన బెయిల్‌పై కంటిన్యూ అవుతారా? ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా? సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వెళ్లడం మాటేంటి? ఇవే ప్రశ్నలు వైసీపీ నేతలను వెంటాడుతున్నాయి.జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను జనవరి 10కి వాయిదా వేసింది.జగన్ అక్రమాస్తుల కేసు ట్రయిల్ సరిగా జరగలేదని, ఆలస్యమవుతోందని గతంలో రఘురామకృష్ణంరాజు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని అందులో పేర్కొన్నారు. గడిచిన 12 ఏళ్లుగా జగన్ బెయిల్ ఉన్నారని, రద్దు చేయకుంటే విచారణ తీవ్ర జాప్యం జరిగే అవకాశముందని మరో పిటిషన్ దాఖలు చేశారు.రఘురామరాజు వేసిన రెండు పిటిషన్లపై విచారణ చేపట్టింది న్యాయస్థానం. సీబీఐ, ఈడీ ఇచ్చిన నివేదికలు పరిశీలించాక తీర్పు వెల్లడిస్తామని స్పష్టం చేసింది ధర్మాసనం. తదుపరి విచారణను జనవరి 10కి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం న్యాయస్థానానికి అందజేసినట్టు సీబీఐ లాయర్ వెల్లడించారు.సీబీఐ దాఖలు చేసిన స్టేటస్ కో రిపోర్టును తాము పరిశీలించాల్సి వుందని జగన్ తరపు న్యాయవాదులు ప్రస్తావించారు. జనవరి 10న న్యాయస్థానం తీర్పు ఏ విధంగా ఉంటుందోనన్న ఆసక్తి ఆ పార్టీ నేతల్లో మొదలైంది. ఎందుకంటే సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ సిద్ధమవుతున్నారు. కోర్టు తీర్పు అనుకూలంగా వస్తే ఓకే, ఒకవేళ రాకుంటే పరిస్థితి ఏంటన్న చర్చ అప్పుడే మొదలైంది.



## చెత్తలోకి చేరుతున్న మిర్చి, టమాటా



**కర్నూలు, డిసెంబర్ 14, పెన్ పవర్:** నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా, మిర్చి ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్లు లేక పారబోయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి వరకు రూ.60-70 ఓ దశలో రూ.100 రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. ఏపీతో పాటు తెలుగు రాష్ట్రాల మార్కెట్లకు కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున టమాటా విక్రయాలు జరుగుతుంటాయి. మూడు నెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ధరలు అమాంతం పెరిగాయి. కొత్త పంట చేతికి వచ్చే సరికి ధరలు పడిపోయాయి. దీంతో కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో గురువారం టమాటా రైతులు ఆందోళనకు దిగారు. పత్తికొండ- గుత్తి రహదారిలో రైతుల ఆందోళనకు దిగారు.వ్యవసాయ మార్కెట్లలో టమాటా, మిర్చి ధరలు గురువారం ఒక్కసారిగా పడిపో యాయి. కిలో టమాటా రూపాయి కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు హతాశులై మార్కెట్లలో పారబోశారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.దళారుల దోపిడీని నిరసిస్తూ పత్తికొండ- గుత్తి ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. నాణ్యత ఉన్న పంటకు గిట్టుబాటు ధర కూడా ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహంతో రగిలిపోయారు. మార్కెట్లలో వ్యాపారులు కుమ్మక్కై తక్కువకు ధరలకు వేలం పాడుతుండటంపై రైతులు రగిలిపోయారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో టమాటా పంట ఒక్కసారిగా రావడంతో ధరలు ఒక్కసారి పడిపోయినట్టు మార్కెట్ యార్డు కార్యదర్శి చెబుతున్నారు. వారం రోజు లుగా టమాటా ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నా పూర్తిగా పడి పోలేదని నాణ్యతలేని పంటకు మాత్రమే వ్యాపారులు తక్కువ ధరకు అడిగారని తోటల్లో సాగు చేసిన టమాటా క్వింటాలు ధర రూ.1,800 వరకు పలికిందని మెట్ట భూముల్లో సాగు చేసిన పంట నాణ్యత దెబ్బతినడంతో తక్కువ ధర పలుకుతోందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతు బజార్లలో కిలో టమాటా ధర 25 గా ఉంది. కర్నూలు జిల్లా పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో మాత్రం గురువారం కిలో ధర రుపాయి నుంచి 8 రూపాయల వరకు పలికింది. పత్తి కొండ వ్యవసాయ మార్కెట్‌లో నిత్యం 200 టన్నుల కొనుగోళ్లు జరుగుతాయి. పత్తికొండలో కొనుగోలు చేసిన వ్యాపారులు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు.ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో కూడా పంటలు అందుబాటులోకి రావడంతో పత్తికొండ నుంచి ఎగుమతి అయ్యే టమాటాకు డిమాండ్ తగ్గింది. దీంతో వ్యాపారులు ధర తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. గురువారం మార్కెట్లో కనీస ధరలు కూడా లేకుండా కొనడంపై రైతులు ఆగ్రహంతో టమాటాలను మార్కెట్లోనే పారబోసి వెళ్లిపోయారు. కొందరు పత్తికొండ రహదారిపై ఆందోళనకు దిగారు.బాపట్ల జిల్లా సంతమాగులూరులో మిర్చి ధరను తగ్గించడంతో రైతులు రోడ్డుపై పారబోశారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలు ధర రూ.3వేలు ఉంటే వ్యవసాయ మార్కెట్లో రూ.1200మాత్రమే చెల్లిస్తుండటంతో రైతులు పంటను చెత్తలో పారబోశారు. సంతమాగలూరు మండలం కొమ్మాలపాడులో చేలలో కోసిన పంటను చెత్త కుప్పలో పారబోశారు.

## కేంద్ర మంత్రిగా పవన్...

**తిరుపతి, డిసెంబర్ 14, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో ఊహించని మార్పులు జరగబోతున్నా యా? సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ ఆలోచనకు మోదీ సర్కార్ ఓకే చెప్పిందా? జమిలి ఎన్నికల నేపథ్యంలో ఈ ప్లాన్ చేశారా? కేంద్రం నుంచి ఏపీకి పెద్ద మొత్తంలో నిధులు రావడం ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.దేశంలో జమిలి ఎన్నికలు వేడి కొనసాగుతోంది. దీనికి సంబంధించి రేపో మాపో మోదీ సర్కార్ పార్లమెంట్‌లో బిల్లు పెట్టబోతోంది. ఆ తర్వాత జేపీసీకి ఇవ్వాలని నిర్ణయించు కుంది. ఆ తర్వాత ఈ బిల్లుకు ఆరేడు సవరణలూ జరగనున్నాయి. కాకపోతే మోదీ సర్కార్‌ను ఒకటే వెంటాడుతోంది.ఈసారి సౌత్‌లో ఎక్కువ సీట్లు సాధించాలనే కమలనాథులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. రీసెంట్ జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ ఛరిష్మా కలిసొచ్చింది. దీంతో మూడింట రెండొంతుల మెజార్టీ బీజేపీ కూటమి దక్కించుకుని ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకుంది.పవన్ ఛరిష్మాను గుర్తించిన బీజేపీ పెద్దలు పవన్ కల్యాణ్ తమ పార్టీ స్టార్ క్యాంపెయినర్ గా వినియోగించుకోవాలని భావిస్తోంది. అందుకు పవన్ అంగీకరిస్తారా? అన్నది అసలు పాయింట్. నార్త్‌లో బీజేపీ బలంగా ఉన్నా, సౌత్‌లో మాత్రం బలహీనంగా కనిపిస్తోంది. సీట్లు పెరిగిన సందర్భం కనిపించలేదు.

తమిళనాడు, కేరళ, కర్ణాటక ఇలా ఏ రాష్ట్రం చూసినా బీజేపీకి పెద్ద లోటు కనిపిస్తోంది. దాన్ని భర్తీ చేసేందుకు బీజేపీ హైకమాండ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పవన్ కల్యాణ్ కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటే, దక్షిణాదికి సరైన స్టార్ క్యాంపెయినర్ లభించినట్లు అవుతుందన్నది కమలనాథుల ఆలోచనగా చెబుతున్నారు. దీనికితోడు జమిలి ఎన్నికలు 2028లో జరగడం ఖాయమనే ప్రచారం లేకపోలేదు.ఇక ఏపీ విషయానికొద్దాం.. రీసెంట్‌గా నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటన చేయడంతో తెలుగు తమ్ముళ్లు కాసింత అసహనం వ్యక్తం చేశారట. తక్కువ సీట్లు గెలిచిన వారికి ఒకే కుటుంబంలో రెండు మంత్రి పదవులు ఎలా ఇస్తారంటూ నేతల మాటల చర్చ సీఎం చంద్రబాబు చెవిలో పడింది.రీసెంట్‌గా సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తే.. సీనియర్ల నుంచి ఏమైనా ఒత్తిడి రావచ్చనే చర్చ జరిగిందట. ఈ క్రమంలో నాగబాబు కేబినెట్‌లో చోటు కల్పించి, మోదీ కేబినెట్‌లోకి పవన్ వెళ్తే ఎలా వుంటుందనే చర్చ జరిగిందట.ఈ నేపథ్యంలో ఏపీ నుంచి ఓ వర్తమానం ఢిల్లీకి వెళ్లడం, అక్కడి బీజేపీ పెద్దలు అందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిపోయిందని పొలిటికల్ సమాచారం. మంత్రిగా ఉంటూనే నాగబాబు రాష్ట్ర వ్యవహారాలను చక్కబెట్టడానికి వీలవుతుందని అంటున్నారు.పవన్ కేంద్రమంత్రిగా ఉంటూ బీజేపీ పెద్దలతో నిత్యం టచ్‌లో ఉండటానికి ఇదొక మార్గంగా బాబు-పవన్ ద్వయం ఆలోచన. ప్రస్తుతం ఏపీ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నారు. అందులో ఒకరు రామ్మోహన్‌నాయుడు కాగా, మరొకరు పెమ్మసాని ఉన్నారు. దీనికి పవన్ కూడా తోడైతే రాష్ట్రానికి కావల్సిన నిధులు, ప్రాజెక్టులు తీసుకొచ్చే అవకాశముందని అంటున్నారు.

# సూర్య గొప్ప మనసు.. రహానే సెంచరీ కోసం ఏం చేశాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో అజింక్యా రహానే సూపర్ ఫామ్ కొనసాగుతోంది. వరుసగా హాఫ్ సెంచరీలు చేసి దూసుకెళ్తున్న ఈ టీమిండియా వెటరన్ బ్యాటర్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో సత్తా చాటాడు. 56 బాల్స్‌లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. అవకాశం ఉన్నపటికీ రహానే రెండు పరుగుల దూరంలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. రహానే సెంచరీ కోసం సూర్య తన శైలికి భిన్నంగా ఆడడం విశేషం. ఈ మ్యాచ్ లో సూర్య 7 బంతుల్లో ఒక పరుగే చేసి ఔటయ్యాడు. అంతర్జాతీయ మ్యాచ్ ల్లో బౌలర్లను ఉతికారేసే సూర్య దేశవాళీ క్రికెట్ లో ఇలాంటి ఆట తీరు ఆశ్చర్యంగా అనిపిస్తుంది. అయితే సూర్య రహానే సెంచరీ కోసం డాట్ బాల్స్ ఆడాడు. ముంబై విజయానికి చేయాల్సిన పరుగులు 10. ఈ సమయంలో రహానే 90 పరుగుల వద్ద బ్యాటిగ్ చేస్తున్నాడు. దీంతో 16 ఓవర్ చివరి మూడు బంతులను డాట్ బాల్స్ గా ఆడాడు. చివరి బంతి బౌండరీ వద్దకు వెళ్లినా సింగిల్ కోసం రాలేదు. సూర్య ఇచ్చిన అవకాశాన్ని రహానే సద్వినియోగం చేసుకోలేకపోయాడు.

98 పరుగుల వద్ద భారీ షాట్ కు ప్రయత్నించి ఔటయ్యాడు. రహానే ఔటైనా సూర్య ఆలోచన విధానం అందరినీ ఆకట్టుకుంది. రహానేతో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (46) కూడా రాణించడంతో.. శుక్రవారం జరిగిన సెమీస్‌లో ముంబై 6 వికెట్ల తేడాతో బరోడాపై నెగ్గింది. టాస్ ఓడిన బరోడా 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 పరుగులు చేసింది. 159 పరుగుల లక్ష్యాన్ని ముంబై 17.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసి గెలిచింది.

# బ్యాడ్ లక్ అంటే ఇదే: చేజేతులా వికెట్ పారేసుకున్న విలియంసన్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫామ్ లో ఉన్న బ్యాటర్ చేజేతులా వికెట్ పారేసుకుంటే ఎంత బాధ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ విలియంసన్ కి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. సెంచరీల మీద సెంచరీలు బాదేస్తూ రికార్డులు బద్దలు కొడుతున్న ఈ కివీస్ స్టార్.. ఊహించని రీతిలో ఔటై తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఇంగ్లాండ్ తో హామిల్టన్ వేదికగా జరుగుతున్న టెస్టులో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇన్నింగ్స్ 59 ఓవర్ లో పాట్స్ వేసిన చివరి బంతిని విలియంసన్ డిఫెన్స్ ఆడాడు. బంతి స్టెప్ పడి క్రీజ్ వెనక్కి వెళ్ళింది. ఇది గమనించిన విలియంసన్ బంతి వికెట్లను తగులుతుందేమో అని కాలితో బంతిని పక్కకు లాగే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బంతి వెళ్లి సరాసరి వికెట్లను తగిలింది. దీంతో తన వికెట్ కు తానే విలియంసన్ పోగొట్టుకున్నాడు. తీవ్ర నిరాశకు గురైన కేన్ బాధతో పెవిలియన్ కు చేరాడు. ఈ మ్యాచ్ లో 44 పరుగులు చేసి మంచి టచ్ లో ఉన్న ఈ కివీస్ స్టార్ ఊహించని రీతిలో ఔట్ కావడం విచారానికి గురి చేస్తుంది. ఈ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేసింది. క్రీజ్ లో సాంట్నర్ (50),విలియం ఒరోర్కే(0) ఉన్నారు. 63 పరుగులు చేసిన కెప్టెన్ టామ్ లాతమ్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో పాట్స్, అట్కిన్సన్ తలో మూడు వికెట్లు పడగొట్టారు. కార్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. స్టోక్స్ కు ఒక వికెట్ దక్కింది.



# బంగ్లా ఆల్ రౌండర్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిషేధం



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్, ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. అతని బౌలింగ్ శైలి ఐసీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉందని తేలడంతో.. బౌలింగ్ చేయకుండా ఇంగ్లండ్ మరియు వేల్స్ క్రికెట్ బోర్డు (%ఐజఐదీ%)బంగ్లా ఆల్ రౌండర్‌పై నిషేధం విధించింది.షకీబ్ ఈ నెల ప్రారంభంలో లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో బౌలింగ్ పరీక్షను ఎదుర్కొన్నాడు. ఆ టెస్టులో అతని బౌలింగ్ యాక్షన్‌లో మోచేయి పొడిగింపు మించిపోయినట్లు నిర్ధారించారు. నిబంధనల ప్రకారం, మోచేతి పొడిగింపు 15 డిగ్రీల థ్రెషోల్డ్ కంటే తక్కువగా ఉండాలి. కానీ, షకీబ్ ఆ పరిధిని మించిపోతున్నట్లు కనుగొన్నారు. ఈ క్రమంలోనే ఈసీబీ ససెన్షన్ వేటు వేసింది. ఈ నిషేధం డిసెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చినట్లు ఈసీబీ అధికారులు వెల్లడించారు.షకీబ్‌పై పడిన సస్పెన్షన్ రద్దు కావాలంటే.. ఈ ఆల్‌రౌండర్ ఐసీసీ పర్యవేక్షణలో బౌలింగ్ టెస్టును ఎదుర్కోవాలి. అందులో తన యాక్షన్ సరైనదని నిరూపించుకోవాలి. ఈ ఏడాది కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సర్రే తరఫున బరిలోకి దిగిన షకీబ్.. సోమర్‌సెట్‌తో జరిగిన పోరులో 9 వికెట్లు పడగొట్టాడు. ఆ మ్యాచ్ ముగిసిన అనంతరం అతని బౌలింగ్ యాక్షన్‌పై అంపైర్లు రిఫరీకి ఫిర్యాదు చేశారు.

## గ్లామ్ బాంబ్ విసిరిన పూల కియారా



# అనసూయ.. చీరలో హంసలాంటి అందం..



తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది.అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ "హంస అందం" అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది.అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అనసూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు.ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు అనసూయ ఫ్యాషన్ సెన్స్‌ను కొనియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ట్రెండ్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం ఆమె ప్రత్యేకత. ఆమె తన ఫోటోషూట్‌ల ద్వారా యువతకు ఫ్యాషన్ స్ఫూర్తిగా నిలుస్తూ, మరింత ప్రశంసలు అందుకుంటోంది. ఇక ప్రస్తుతం కూడా అనసూయ పలు బిన్నమైన సినిమాలతో బిజీగా మారింది. అలాగే తమిళ్ హిందీ భాషల్లో కూడా ఆమె అవకాశాలు వస్తున్నట్లు టాక్.

## హెబ్బా పటేల్ చీరలోకి జారిపోయింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com